THE ANDHRA PATRIKA, MADRAS.

ఉత్తమ శైవమత గ్రంథము
షండితారాధ్యచరిత్ర
వెల రు 5-0-0లు. పోస్టింగ్‌ఖర్చు రూ. 1-5-0.
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మద్రాసు 1.

ఆంధ్రపత్రిక

318079

శ్రీ సాహసమ్ము

Regd. No. M, 1118 సంపుటం 38. సంచిక 180 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. మంగళవారం 2-10-1951 వెల 1 అణా, పోస్టు 0-1-2.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణవిషయంలో భారతప్రభుత్వ వైఖరి వివరణ

భారతదేశంలోని ఫ్రెంచి పోర్చుగీస్ భూభాగాలు

కేంద్రప్రభుత్వ విధానాన్ని పునరుద్ఘాటిస్తూ పార్లమెంటులో ప్రధాని నెహ్రూ ప్రకటన

రిడ్జివే సంప్రతింపులపట్ల కమ్యూనిస్టుల మౌనం

టోకియోకు జనరల్ బ్రాడ్లీ రాక

టోక్యో, సెప్టెంబర్ 30: కొరియా యుద్ధవిరమణ సంప్రదింపులు కేసాంగ్ నుంచి పోంగ్యోనికి మార్చబడినవి మంత్రరాజ్య పర్యవేక్షణాధి రిడ్జివే చేసిన ప్రతిపాదనపట్ల కమ్యూనిస్టులు ఇంతవరకూ ప్రాధాన్యం ఇవ్వలేదు.

కీకింగ్ రేడియో పెకింగ్ ప్రకటన చేస్తూ, శాంతి సంప్రదింపులు భిన్న దృక్పథాన్ని సమ్మతం పెట్టుకుని మిత్రపైన్యాధికారులు కొత్తదండయాత్రలకు సన్నాహాలు చేస్తున్నట్లు ఆరోపించింది. అమెరికన్ పర్యవేక్షణాధి జనరల్ బ్రాడ్లీ టోక్యోకువచ్చి, కొత్త ఆయుధాలను ప్రయోగించటం, కొత్తతోట్ల నెలలను దించటం మొదలైన విషయాలను రిడ్జివేతో చర్చిస్తున్నట్లు కూడా ఆరోపించింది.

యుద్ధవిరమణ సంప్రదింపుల విషయమై తాను రిడ్జివేకు కొత్తసూచనలు ఏవీ తీసుకురాలేదని, కొత్త దండయాత్రల సన్నాహాల విషయమై చర్చించటానికూడా రాలేదని జనరల్ బ్రాడ్లీ ఒక ప్రకటనలో అన్నారు.

నిన్న అమెరికా భారీ బాంబర్లు పోస్టాంగ్యాంగ్ మీద విస్తృతంగా బాంబులు వేసినవని ఉత్తర కొరియన్ ప్రకటన ఆరోపించింది.

అమెరికా సైన్యంలో నిర్బంధ సైనికదళాలు

వాషింగ్టన్, సెప్టెంబరు 29: నవంబర్, డిసెంబర్ నెలలలో, 55900 మంది నిర్బంధసైనిక శిక్షణలు పొందుతారని, అమెరికన్ కాలాదళ సైన్యం రెండు డివిజనుకు పైగా పెంచబడుతున్నదనీ, అమెరికా రక్షణశాఖ కార్యాలయం నేడు ప్రకటించింది.

కొరియా యుద్ధంలో సమితి బలాల నష్టాలు

హాంకాంగ్, సెప్టెంబరు 30 కొరియా వివాదం శాంతియుతంగా పరిష్కారం కావాలనే వైపా మొదటి నుంచి కోరుతున్నదని కమ్యూనిస్టు వైపా ఉపప్రధాని యాకోవ్ మాలిక్ రాత్రి ప్రకటించారు. వైపా రిపబ్లిక్ ద్వితీయ వార్షిక దినోత్సవాల సందర్భంలో పెకింగు రేడియోలో ప్రసంగిస్తూ ఆయన ఇంకా ఇలా అన్నారు: "1950 అక్టోబరు 25 న తేదీని వైపా స్వచ్ఛంద సైనికులు కొరియా యుద్ధంలో ప్రవేశించారు. అప్పటి నుంచి 1951 సెప్టెంబరు 10 వ తేదీ వరకు కొరియా యుద్ధంలో 8,17,000 మంది సమితిసైనికులు నిహతులైనారు. వారిలో 3,40,000 మంది బ్రిటిష్ అమెరికన్ ఫ్రెంచి టర్కిష్ సైనికులు ఉన్నారు."

స్వామీసీతారాంకు ప్రధాన మంత్రి నెహ్రూ లేఖ

ఏకీభావం కుదిరినా ఎన్నికల అనంతరమే రాష్ట్రనిర్మాణ కార్యక్రమారంభమని సూచన

"భాషారాష్ట్రాల నిర్మాణ విషయంలో నా వ్యక్తిగత అభిప్రాయాలు ఏమైనప్పటికీ ఆంధ్రరాష్ట్రానికి సంబంధించి సంతవరకు, అట్టి రాష్ట్రం ఏర్పాటు కావాలన్నది నాకు సుస్పష్టమైన విషయమే. ఆంధ్రులు తమకు అలాంటి రాష్ట్రం కావాలని గాఢంగా వాంఛించడమే చాలు ఈ విషయంలో నేనీ నిర్ణయానికి రావడానికి. నాకు తెల్సినంతవరకు ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి తమిళనాడు అడ్డు రాదలచలేదు. ఈ విధంగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడాలన్న విషయం నికరమైనట్లే భావించవచ్చు. అలాంటప్పుడు అట్టి రాష్ట్రం ఎంత త్వరగా ఏర్పడితే అంత మంచిది. ఆలస్యం జరగడంవల్ల అస్థిర స్థితి దీర్ఘమై, అందువల్ల ఎవరికీ ఎలాంటి మేలు ఉండకుండా పోతుంది," అని పండిట్ నెహ్రూ సెప్టెంబరు 29 న స్వామి సీతారాంకు వ్రాసిన లేఖలో ఉద్ఘాటించారు.

ప్రధానమంత్రి ఈ లేఖలో ఆంధ్ర రాష్ట్రనిర్మాణానికి ఇంతవరకు అవరోధాలుగా ఉంటున్న వివిధ అంశములను పేర్కొన్నట్లూ, అందరూ తాను కన్యంతో సుహృద్భావంతో వ్యవహరిస్తే వాట్ని అన్నింటిని సులభంగానే అధిగమించవచ్చునని తెల్పినట్లు తెలుస్తున్నది. ఈ విధంగా ఒప్పందం కుదిరినా ఎన్నికల్లోప్రజ ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పాటుచేయడం అసాధ్యం అని భావించినట్లు కూడా తెలుస్తున్నది.

"ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు కావాల్సిందే అనే అభిప్రాయం కలిగి కాలమైన తరువాతే ఇక మిగిలిన ప్రశ్న ఒక్కటే. అలాంటి రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడానికి అనుసరించవలసిన పద్ధతులు ఏమిటి అన్నది. ఒక లక్ష్యాన్ని సాధించేందుకు మనం అనుసరించే పద్ధతులు చాలా ముఖ్యమైనవని, ప్రధానంగా, మీరూ అంగీకరిస్తారు. అశాంతి తూర్గాన్ని అణచరించడంవల్ల గమ్యస్థానం చేరడంలో జాప్యమవుతుంది కావచ్చు, అటుకనుచారైగాన్పర్గలు, మనస్తాపాలుకూడా ఏర్పడవచ్చు. కాబట్టే ఏకైక పరమ అందరికీ సమ్మతమైన మార్గాన్ని అన్వేషించడం, అనుగమించడం వాంఛనీయమని నా అభిప్రాయం. "సమ్మతం"అని నేను చెప్తున్నాను కేవలం ప్రతి ఒక్కరి అంగీకారం కావాలని నేను భావించడంలేదు. ప్రతి ఒక్కరి సమ్మతి కావాలనడం భావ్యమూ కాదు. ప్రధాన అంశాలపై స్థూలంగా ఏకాభిప్రాయం ఉండాలనే నేను కోరుతూ ఉన్నాను. అనేక విషయాలమీద విభిన్నసంఘం ఒక ఒప్పందాన్ని సాధించింది. అది ఎంతో భవిష్యకారి కాగలదు. అయితే ఇంకా అనిశ్చయంగానూ, అస్పష్టంగానూ ఉన్న విషయాలు కొన్ని ఉన్నవి. ఏ విషయమీదైనా మనిషుల్లో ఒకటి ఉంచుకొని పైకి ఒక నిర్ణయానికి రావడంవల్ల వివాదాలు ఏర్పడ్డం తథ్యం. పర్యవసానంగా మనస్తాపాలు కలగడం సహజం. అయితే పటుతర విభిన్నతే ఒక్కటే కాదు. ఇంకా అనేకం ఉన్నవి. ఇవన్నీ ఒక్కటిగా పడటం, లేవట్లూ, సభ్యులలో సభ్యులకు పొరుపులు, అభిప్రాయ భేదాలూ వాటికవచ్చినట్లూ అర్థం అవుతుంది. ఇందుకుగల కారణాలేమిటో పరిశీలించుకొని, అవసరమయితే, ఆయా కమిటీలను పునర్నిర్మించ వలసిందిగా కోరుతున్నాను.

రాబోయే ఎన్నికలలోగానీ, ఆపన్నికల కంటె ముఖ్యమయిన తదితర కార్యకలాపాలలోగానీ మన పక్షం జయం కల్గుతుందా, అపజయం కల్గుతుందా అనేది కాంగ్రెసు సంస్థను పటిష్టం చేయగల్గడంమీద ఆధారపడి ఉంటుంది. పునర్నిర్మాణం అందుకు అవసరం అనుకొన్నప్పుడు ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలను కార్యవర్గాలను పునర్నిర్మించడంతోనే దానిని పునర్ముఖం పట్టించ వలసి ఉంచింది. మూడు ఇది అయితే, ఆ పిమ్మట జిల్లా కమిటీల సంగతి ఎత్తులో వచ్చు. ఇదంతా ఇంతదూరం ఎందుకు చెబుతున్నానంటే, కాంగ్రెసుయొక్క మహత్తరమైన అత్యాశలను సాధించడానికి కాంగ్రెసు కార్యకర్తలంతా ఐకమత్యంతో కృషిచేస్తారు. చేస్తున్నారు అనే విశ్వాసం ప్రజలలో కలగచేయటం చాలా అవసరం. కాంగ్రెసు ఇదివరలో మూడా తత్వంవల్ల చాలా దెబ్బతింది. అనేకమంది సభ్యులు కాంగ్రెస్ నుంచి తమ్మ రాజీనామాలిచ్చి వెళ్ళిపోయారు. కాంగ్రెసు లక్ష్యాలతోను విధానాలతోను ఏకీభవించని వ్యక్తి ఎవరైనా కాంగ్రెసునుంచి నిష్క్రమిస్తే మనం విచారించవలసిన పని లేదు. కాని అధ్వమైన కాంగ్రెసువాదులకాంగ్రెసులో ఉండటం దుష్టమై పోతున్నదంటేగానీ, కాంగ్రెసులో మూతాతిత్వం ప్రబలి పోతున్నదనే అభిప్రాయం ప్రజలలో కలిగినా గానీ అది మనకు చాలా హానికరం.

(3-వ పేజీ చూడుడు)

'ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలను అవసరమైతే పునర్నిర్మించాలి'

వివిధ కాంగ్రెస్ సంఘాలకు నెహ్రూ ఆదేశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 29: కాంగ్రెసు యోగక్షేమాలను దృష్టిలో పెట్టుకొని, ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలను కార్యవర్గాలనూ, అవసరమైన ప్రతిచోటా పునర్నిర్మించ వలసిందని ఆదేశిస్తూ, కాంగ్రెసు అధ్యక్షుడు జవహర్‌లాల్ నెహ్రూ వివిధ కాంగ్రెసుకమిటీలకు ఈనెల ఒక సర్క్యులర్ జారీ చేశారు.

ఇదివరలో వచ్చిన తీర్మానములను పరిశీలించి మూస్తే, ఆయా ప్రదేశ్ కాంగ్రెసు కమిటీల్లోనూ, జిల్లా కాంగ్రెసు కమిటీల్లోనూ వ్యవహారాలు ఏవిధంగా పడటం, లేవట్లూ, సభ్యులలో సభ్యులకు పొరుపులు, అభిప్రాయ భేదాలూ వాటికవచ్చినట్లూ అర్థం అవుతుంది. ఇందుకుగల కారణాలేమిటో పరిశీలించుకొని, అవసరమయితే, ఆయా కమిటీలను పునర్నిర్మించ వలసిందిగా కోరుతున్నాను.

రాబోయే ఎన్నికలలోగానీ, ఆపన్నికల కంటె ముఖ్యమయిన తదితర కార్యకలాపాలలోగానీ మన పక్షం జయం కల్గుతుందా, అపజయం కల్గుతుందా అనేది కాంగ్రెసు సంస్థను పటిష్టం చేయగల్గడంమీద ఆధారపడి ఉంటుంది. పునర్నిర్మాణం అందుకు అవసరం అనుకొన్నప్పుడు ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలను కార్యవర్గాలను పునర్నిర్మించడంతోనే దానిని పునర్ముఖం పట్టించ వలసిందే. మూడు ఇది అయితే, ఆ పిమ్మట జిల్లా కమిటీల సంగతి ఎత్తులో వచ్చు. ఇదంతా ఇంతదూరం ఎందుకు చెబుతున్నానంటే, కాంగ్రెసుయొక్క మహత్తరమైన అత్యాశలను సాధించడానికి కాంగ్రెసు కార్యకర్తలంతా ఐకమత్యంతో కృషిచేస్తారు. చేస్తున్నారు అనే విశ్వాసం ప్రజలలో కలగచేయటం చాలా అవసరం. కాంగ్రెసు ఇదివరలో మూడా తత్వంవల్ల చాలా దెబ్బతింది. అనేకమంది సభ్యులు కాంగ్రెస్ నుంచి తమ్మ రాజీనామాలిచ్చి వెళ్ళిపోయారు. కాంగ్రెసు లక్ష్యాలతోను విధానాలతోను ఏకీభవించని వ్యక్తి ఎవరైనా కాంగ్రెసునుంచి నిష్క్రమిస్తే మనం విచారించవలసిన పని లేదు. కాని అధ్వమైన కాంగ్రెసువాదులకాంగ్రెసులో ఉండటం దుష్టమై పోతున్నదంటేగానీ, కాంగ్రెసులో మూతాతిత్వం ప్రబలి పోతున్నదనే అభిప్రాయం ప్రజలలో కలిగినా గానీ అది మనకు చాలా హానికరం.

(3-వ పేజీ చూడుడు)

ఉద్యోగాలలో కమ్యూనల్ జి. ఓ. కు ప్రత్యామ్నాయం

మద్రాసు ప్రభుత్వ ప్రకటన

మదరాసు, సెప్టెంబరు 29: ఉద్యోగ నియామకాలకు కులనిష్పత్తి పుత్తిర్వు అమలు జరుపుట రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చి నందున వుద్యోగులరిక్రూట్‌మెంటు నిబంధనలు మార్పు చేస్తూ ప్రభుత్వంవారు నేడొక ప్రకటన చేశారు.

కొత్త నిబంధనల ననుసరించి 20 ఉద్యోగాలలో ముగ్గురిని షెడ్యూల్డు జాతులు, కొండజాతులనుండి, రెండురిని వెనుకబడిన జాతులనుండి తీసుకొని మిగిలిన 12 ఉద్యోగాలను అన్నికులాలలోనుండి బహిరంగ పోటీద్వారా భర్తీచేస్తారు. పాధ్యమైన అంతవరకు రిక్రూట్‌మెంటు ఈ తరగతులనుండి వంతులమీద చేస్తారు. ఈ పుత్తర్వు వెంటనే అమల్లోకి వస్తుంది.

ప్రభుత్వప్రకటన పాఠం:

బ్రాహ్మణ హిందువులు, వెనుకబడిన హిందువులు, బ్రాహ్మణులు, హరిజనులు, ఆంగ్లో ఇండియనులు, ఇండియన్ క్రైస్తవులు, ముస్లిములకు ప్రభుత్వోద్యోగాలను రిజర్వుచేస్తూ 1947 నవంబరు 21 వ ప్రభుత్వం జారీచేసిన పుత్తర్వుగూర్చి సుప్రీంకోర్టువారి తీర్పును ప్రభుత్వంవారు జాగ్రత్తగపరిశీలించారు.

సుప్రీంకోర్టు తీర్పు నమనుసరించి ఉద్యోగాలను ఆర్టికిల్ 16

(3-వ పేజీ చూడుడు)

మతదురభిమానం దేశక్షేమానికి ప్రమాదకరం

పంజాబులో నెహ్రూ కాంగ్రెస్ ప్రచారం

జాతీయతా, సెప్టెంబరు 30: భారత ప్రధాని నెహ్రూ రాబోవు ఎన్నికల సందర్భములో కాంగ్రెసు పక్షమున ప్రచారము నేడు పంజాబు రాష్ట్రములో జాతీయతాలతో ప్రారంభించారు. ఇంతటి ప్రజ్ఞాండమైన సభ యీసాయంత్రం కాలంలో జరుగలేదు. పంజాబు రాష్ట్రంలోని అనేక ప్రాంతాలనుండి సుమారు అతి ప్రజలు లాహరు పట్టణం చేరుకొనినారు. నెహ్రూగారు ఉపన్యాసం వినుటకు జేజేమైదానంలో గంటలకొలదిగా ప్రజలు వేచియుండిరి.

నేటి ఉపన్యాసంలో మత ద్వేషము విభేద భావములను తీవ్రంగా ఖండిస్తూ లాల్‌చంది విధంగా ఉపన్యసించారు:

మత దురభిమానం వల్లనే మన దేశంలో భిన్న వర్గాలకు సఖ్యత లేకుండా ప్రజలు చీలిపోవడం సంభవించింది.

ఈ విధంగా అంతర్యుద్ధాలు చేరుకోవడం వల్లనే దేశ స్వాతంత్ర్యమైన జాతీయతకు అనుభవించింది. మత సంబంధమైన సంఘాభిమానములు కలవారి ఉద్దేశములు ఎట్టి దైనప్పటికీ, వారి ఉద్యమము తర్వాత అనేక ప్యాతిత్రయములను పుట్టుటకు చేశాయి.

స్వయంతాభిమాన ప్రధానమగు వైనమైన మంటి హిందూమహాసభ, రాష్ట్రీయ స్వయంసేవక సంఘం, సిఖ్ సంఘం మొదలైన సంఘములు జాతీయతకు ఉపద్రవమును విరాయనివడ్డు. హిందూరాష్ట్ర సంస్థాపన సంకల్పము చేయలేదు సారి సంకల్పము. అది కేవలానికి అసాధ్యమైన ఉద్యమం.

నేను పంజాబులోని పాకిస్థాన్ ప్రాంతములందు కలిసినా పంజాబులో వారికి గల మనస్తత్వాలను పర్యంతవడానికి జాతీయ నాయకులు వచ్చారు. కాని, ఎన్నికల ప్రచారం కోసం కాలేదు. ఎన్నికల సందర్భంలో అయా పార్టీలవారు అనేక వాగ్దానాలు చేస్తారు. కాని, నేను చేసే వాగ్దానం ఒక్కటే. అదేమనగా, నా చేతిలో ఉన్న అధికారం ప్రజలకోసమే వినియోగిస్తాను. ఇతర పార్టీలవారు చేసే వాగ్దానాలు అనేక వాగ్దానాలు చేయవచ్చు. లేదా తాను గెల్చి అధికారం వహిస్తామనే నమ్మకం వారికి లేదు గనుక అనేక వాగ్దానాలు చేయవచ్చు. నోటిమాటలతో నినాదాలతో నేను ప్రపంచం నడవడంలేదు.

త్యాగంవల్లను, ఆత్మసమర్పణతోను మన ప్రపంచం నడుస్తోంది. అవి రెండూ లేని జాతి తుడిచి పెట్టుకొనిపోతుంది.

కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగం

జాతీయతా సెప్టెంబరు 30: ప్రధాన మంత్రి పండిట్ నెహ్రూ ఈ సాయంత్రం ఆర్య హైస్కూల్ ప్రాంగణంలో సమావేశమయిన కాంగ్రెసు కార్యకర్తల ఎదుట ఉపన్యసిస్తూ, ఈనాడు దేశాన్ని ఎదుర్కొంటున్న ఉపద్రవాలలో కల్లా మతతత్వం ఒక్కటే ప్రమాదకరమయినదనీ, ఈ మతతత్వాన్ని మనం జాతీయతకు కేటాయించాలి కాని, దేశంలో ఉపయోగించరాదు అని అన్నారు.

కాంగ్రెసు సంస్థను పునర్నిర్మించే యత్నంలో అవసరమైన సూచనలు ప్రస్తావిస్తూ తమలో కొందరు తప్పుదోవలో అనుకోవటం, పరిస్థితిని ఒకవేళ కాంగ్రెసుకు పట్టబడుతుందనీ, ఈ పురాణాన్యాధిని పిలాగైనా నిర్యాణించడం కాంగ్రెసు వారుల విధ్యుక్తధర్మం అని అన్నారు.

కాశ్మీర్‌పై గ్రహం నివేదిక అడుగున పడినట్లే

ప్రస్తుతం పర్షియాపై బ్రిటిష్ ప్రభుత్వ ఫిర్యాదుకే ప్రాధాన్యం

న్యూయార్క్, అక్టోబరు 1: కాశ్మీర్ సమస్యపై భద్రతామండలికి మధ్యవర్తి గ్రాహం నివేదిక సమర్పించనికి గడువు సమీపిస్తోంది. ఇంతవరకూ ఆ నివేదికను మైకొంత అవధి సమితిసభ్యుల్లో పంపించారు, అక్టోబర్ 4 వ తేదీతో పర్షియాపంచి బ్రిటిష్ నిష్ణుందని ఉపసంహరించే గడువు పూర్తి అవుతున్నందువల్ల, ప్రస్తుతానికి గ్రాహం నివేదిక అడుగున పడినట్లేనని పి. టి. ఐ. వారి ఇలా తెలియజేస్తున్నారు.

బ్రిటన్ ఫిర్యాదు

సమితి కేంద్రకార్యాలయం, సెప్టెంబరు 30: పర్షియా పై బ్రిటిష్ తీర్మానం పరిశీలించే నిమిత్తం భద్రతామండలి ప్రత్యేక సమావేశం నేడు ప్రారంభమయింది. ఈ సందర్భంలో మండలిలో ప్రదేశపెట్టే తీర్మానాన్ని అమెరికా తీసుకోవలసి సంయుక్తంగా ప్రతిపాదిస్తుందని బ్రిటన్ ఆశించినది. ఈ అలా భిన్నత లేకపోతే ఇర్కుట సమస్యపై ఉన్నమైన వర్గాలవారు కలుసుకున్నారు. ఏదైనా సమస్యలలో అమెరికాతో తన వాదనకు సంపూర్ణంగా అనుకూలిస్తుందనే విశ్వాసంతోనే ఈ బ్రిటన్ అనుకూలించడానికి బ్రిటన్ నిర్ణయించినది. యా పరిస్థితి పరిణామంగా కాశ్మీర్ వివాదం మూలపడినట్లే.

మండలిఅధ్యక్షునికి బ్రిటన్ లేఖ

అమెరికాలోని బ్రిటిష్ రాయబారి అక్కడినుండి జోక్యం లేకుండా పర్షియాసమస్యనిరోధించవలసినదని బ్రిటన్ సోమవారంనాడు భద్రతామండలి అధ్యక్షుడికి విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తున్నది. పర్షియా లో ప్రస్తుత పరిస్థితి ప్రపంచశాంతి భద్రతలకు భంగకరంగా ఉన్నదనికూడా బ్రిటన్ పేర్కొన్నది.

బ్రిటిష్ ప్రతినిధివర్గ నాయకుడు సర్ గ్లాడ్విన్ జెబ్ ప్రదేశపెట్టే తీర్మానంలో "అంతర్జాతీయ న్యాయస్థానం వారి తాత్కాలిక నిర్ణయాన్ని పర్షియా పాటించాలి" అని కూడా ఉన్నది.

పర్షియా అధికారులకు మండలి ఆహ్వానం పంపుతూ న్యాయవాదిస్తున్న యాంగ్లో ఇరానియన్ ఆయిల్ కంపెనీ గవర్నర్ మండలి సభ్యులకు విందుచేశారు. ఆ విందులో పోలీసువారంనాడు మండలి సమావేశం జరపవలసిన నిర్ణయం జరిగినదనీ, అయితే ఈ విషయంలో మండలి ఎంత వరకు బ్రిటన్‌కు సహకరించేదీ తెలియదు. ఈ సందర్భంలో మండలిలో ప్రదేశపెట్టే తీర్మానాన్ని అమెరికా తీసుకోవలసి సంయుక్తంగా ప్రతిపాదిస్తుందని బ్రిటన్ ఆశించినది. ఈ అలా భిన్నత లేకపోతే ఇర్కుట సమస్యపై ఉన్నమైన వర్గాలవారు కలుసుకున్నారు. ఏదైనా సమస్యలలో అమెరికాతో తన వాదనకు సంపూర్ణంగా అనుకూలిస్తుందనే విశ్వాసంతోనే ఈ బ్రిటన్ అనుకూలించడానికి బ్రిటన్ నిర్ణయించినది. యా పరిస్థితి పరిణామంగా కాశ్మీర్ వివాదం మూలపడినట్లే.

చిత్తూరు సరిహద్దుల సమస్యపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ నిర్ణయం

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని ప్రకటన పరిశీలనకు ప్రత్యేక సభ్యుని నియామకం

మదరాసు, అక్టోబరు 1: "చిత్తూరు జిల్లాకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వి. వరదాచారి యం. యల్. ఎ. గారు చిత్తూరుజిల్లాలోని కొంతభాగాన్ని అరవరాష్ట్రంలో కలుపవలెనని చేసిన ప్రకటనసంగూర్చి విచారించి నివేదిక అందచేయుటకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సహాయ కార్యదర్శి శ్రీ యస్. వి. సంగల్వరాయనాయుడుగార్ని కోరడమైంది" అనే తీర్మానము ముగు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం నేడు అంగీకరించింది.

శ్రీ నీలం సంజీవరెడ్డిగారి అధ్యక్షతన నేటి ఉదయం జారీచేసిన ఆదేశంలో జరిగిన కార్యవర్గ సమావేశానికి సభ్యులందరూ, ప్రత్యేకాహ్వానితులు శ్రీయుతులు యం. సత్యనారాయణ, ఆరోగ్యమంత్రి శ్రీ కళా వెంకటరావు, మదుపిల్ల చిట్టి మంతెన వెంకట్రావు, ఆలపాటి వెంకట్రావు యు శ్రీ మతి వి. సీతామహాలక్ష్మమ్మ, చేమూల మూర్తయ్య, మాగంటి బాబి నీడు, నడింపల్లి తిరుపతిరాజు, కడప రామసుబ్బమ్మగార్లు హాజరయ్యారు.

జనరల్ ఎన్నికలకు అభ్యర్థులనునియమించు సందర్భమున కేంద్ర ఎన్నికల సంఘం, అ. భా. కాంగ్రెసుసంఘము నుండి అందిన సర్క్యులర్లను కార్యదర్శిగారు కమిటీవారికి వివరించారు.

రాజమండ్రి మునిసిపల్ చైర్మన్ డా॥ ఎ. వి. జాగేశ్వరరావుగారు కాంగ్రెసు సభ్యత్వమునకు ఇచ్చిన రాజీనామాను ఆమోదించి రాజమండ్రి మునిసిపలు కాంగ్రెస్ పార్టీని పునర్నిర్మాణం చేయుటకు జిల్లా కాంగ్రెసు అధ్యక్షునికి అధికారమిస్తూ కార్యవర్గం తీర్మానించింది.

అనంతపురం మునిసిపలు చైర్మన్ శ్రీ పప్పూరి రామాచారిగారిని కాంగ్రెసునుండి రాజీనామా ఇవ్వకుండా కాంగ్రెసుకు వ్యతిరేకంగా పనిచేస్తూ వున్నందున తగిన సంవత్సరములపాటు కాంగ్రెసు నుండి బహిష్కరిస్తూ క్రమశిక్షణ చర్య తీసుకున్నారు. కార్యవర్గం వారు ఇచ్చిన క్రమశిక్షణ నోటీసుకు శ్రీ రామాచారిగారు సంజాయిషీ పంపినట్లు తెలుస్తోంది. అనంతపురం మునిసిపల్ కాంగ్రెసు పార్టీని పునర్నిర్మాణం చేసుటకు పర్యటన తీసుకొనవలసిందని కార్యవర్గం అనంతపురం జిల్లా కాంగ్రెసు అధ్యక్షుని కోరింది.

ఎన్నికల ప్రచార సంఘం

ఎన్నికల ప్రచారమునకు ఏర్పాటు చేయుటకు జనవరిలోపల ఇతరులను కలుపుకొనే అధికారంతో ఒక ఉపసంఘాన్ని నేడు కార్యవర్గం నియమించింది. అందులో శ్రీ కళా వెంకటరావు, మూగంటి సుబ్బారావు, పిడతల కిషన్‌రావు, యం. సత్యనారాయణ, ఆలపాటి వెంకట్రావు, యు. శ్రీ మతి వి. సీతామహాలక్ష్మమ్మ, చేమూల మూర్తయ్య, మాగంటి బాబి నీడు, నడింపల్లి తిరుపతిరాజు, కడప రామసుబ్బమ్మగార్లు హాజరయ్యారు.

జనరల్ ఎన్నికలకు అభ్యర్థులనునియమించు సందర్భమున కేంద్ర ఎన్నికల సంఘం, అ. భా. కాంగ్రెసుసంఘము నుండి అందిన సర్క్యులర్లను కార్యదర్శిగారు కమిటీవారికి వివరించారు.

రాజమండ్రి మునిసిపల్ చైర్మన్ డా॥ ఎ. వి. జాగేశ్వరరావుగారు కాంగ్రెసు సభ్యత్వమునకు ఇచ్చిన రాజీనామాను ఆమోదించి రాజమండ్రి మునిసిపలు కాంగ్రెస్ పార్టీని పునర్నిర్మాణం చేయుటకు జిల్లా కాంగ్రెసు అధ్యక్షునికి అధికారమిస్తూ కార్యవర్గం తీర్మానించింది.

అనంతపురం మునిసిపలు చైర్మన్ శ్రీ పప్పూరి రామాచారిగారిని కాంగ్రెసునుండి రాజీనామా ఇవ్వకుండా కాంగ్రెసుకు వ్యతిరేకంగా పనిచేస్తూ వున్నందున తగిన సంవత్సరములపాటు కాంగ్రెసు నుండి బహిష్కరిస్తూ క్రమశిక్షణ చర్య తీసుకున్నారు. కార్యవర్గం వారు ఇచ్చిన క్రమశిక్షణ నోటీసుకు శ్రీ రామాచారిగారు సంజాయిషీ పంపినట్లు తెలుస్తోంది. అనంతపురం మునిసిపల్ కాంగ్రెసు పార్టీని పునర్నిర్మాణం చేసుటకు పర్యటన తీసుకొనవలసిందని కార్యవర్గం అనంతపురం జిల్లా కాంగ్రెసు అధ్యక్షుని కోరింది.

పండగరోజులకు
కో-ఆప్టెక్సువారి
ఆహ్వానం

మద్రాస్ హాండ్‌లూం వీవర్స్ ప్రొవిన్షియల్
కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
ఎగ్మూరు మద్రాసు

గంటల పంచాంగము

ఖర సం॥ ఆశ్వయుజ మాసం శుక్ల పక్షం
1951 మంగళవారం ద్వితీయ రా॥9
మంగళ్రుడు వర్జ్యం ప 8-1 ల
శృతీయ అక్టోబరు 3 బుధవారం
మంగళ తృతీయ రా 3-11 జ్యే రా10-35
కే వర్జ్యం ఉ 6-29 కు.

ఆంధ్రపత్రిక

ఒకరికొకరు యెదురనిరించిన పరదాను, యత్నపడుచున్న శత్రు మనస్కులను కలిగి ఆ నాడంతకు నవనీయమునకు తగియుండును పరమతక్కువధరమును కిరణ్ (మహాపారతము)

ఖర సం॥ ఆశ్వయుజ శుక్ల ప్రథమ
మంగళవారం

అభ్యర్థుల నిర్ణయం

"ఏపార్టీకైనా ఎన్నికల్లో విజయాన్ని సాధించడానికి మంచి ప్రణాళిక ఎంత అవసరమో, సమర్థులైన అభ్యర్థులుకూడా అంతే అవసరమే ప్రజాస్వామిక ఉద్వసీచములు, మంచి పెడ్డలు, ఆ ప్రజాస్వామికం ఎన్నుకునే నాయకులవల్ల బయటపడిపోతుంది వివేకంతో, విచక్షణాజ్ఞానంతో. నాయకులను ఎన్నుకుంటే ప్రజాస్వామికం పది కాలాలపాటు వర్ధిల్లుతుంది." ప్రజాస్వామిక ప్రభుత్వవ్యవహారాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఆ విషయంలో ప్రామాణికుడని పేరు పొందిన జాన్ బ్రైస్ అభిప్రాయం ఇది ప్రజాస్వామిక ప్రభుత్వ విధానంలో విశ్వాసం కలవారు ఎవ్వరూ దీన్ని కాదనలేరు

కాంగ్రెస్ అధ్యక్షుడు, భారతప్రధానమంత్రి అయిన పండిట్ నెహ్రూ శాసనసభలకు అభ్యర్థులను ఎన్నుకునే సందర్భంలో ఎన్నికల సంఘాలు గమనించాల్సిన సూత్రాలను వివరించారు. అవి జాన్ బ్రైస్ చెల్లడించిన పై అభిప్రాయాలకు భిన్నంగా లేవు. ఋజువర్తనులు, సత్శీలులు, ధర్మనిరతులు అయిన వారినే కాంగ్రెస్ అభ్యర్థులుగా ఎంచుకోవాలని పండిట్ నెహ్రూ పదేపదే హెచ్చరించుతూ వచ్చారు. విజయమే ప్రధానం కాదన్నారు. అర్హులైనవారు ఎక్కడున్నా సరే, వారు కాంగ్రెస్ అభ్యర్థిత్వాన్ని కోరినా, కోరకపోయినా ఎన్నికల సంఘం అట్టి వారినే ఏకి, కోరి అభ్యర్థులుగా ఎంచాలన్నారు. ఇట్టిది సర్వత్రా సాధ్యంగాకపోవచ్చు, పైగా ఇందువల్ల ఒక క్రొత్త సమస్య కూడా ఏర్పడింది. సభ్యత్వాన్ని కాంక్షించినవారు చాలామంది కాంగ్రెసు ఆహ్వానం కొరకు వేచిఉంటున్నట్లు కన్పిస్తున్నది. తాము అర్హులమనే భావం ఈ విధంగా ఈ కొద్దిమందిలో కలగడం, మిగతా వారంతా, దరఖాస్తులు పెట్టుకున్నవారు, అనర్హులనే అభిప్రాయంఏర్పడ్డం కూడా జరుగుతుంది. దరఖాస్తులు పెట్టుకున్న వారి నుంచైనా అర్హులనుఎన్నుకుంటే అదే చాలు!

ఈ ఆశయం మహోన్నతమైనదే. ప్రధానమంత్రి ప్రకటనలలోని భావాలు ఉదాత్తములైనవే. కాని కాంగ్రెస్ అభ్యర్థులను ఎంచే ఎన్నికల సంఘాలు వీట్ని ఎంతవరకు పరిగణిస్తవి అన్నది అభ్యర్థుల జాబితాలు ప్రకటితమైన తరువాత గాని చెప్పలేము.

రాష్ట్ర అసెంబ్లీకి, ప్రజాప్రతినిధుల సభకు, కౌన్సిల్ రాష్ట్రపతికు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘం దాదాపు 180 మంది అభ్యర్థులను ఎన్నుకోవలసివుంది. వివిధ నియోజకవర్గాలనుంచిదాదాపు 700 మంది కాంగ్రెస్ అభ్యర్థిత్వాలకు దరఖాస్తులు పెట్టుకున్నారు. ఎన్నికలసంఘంవారు సెప్టెంబరు 14నుంచి, 30వరకూ రాష్ట్రం అంతటా పర్యటించి దరఖాస్తుదారుల యోగ్యత, అర్హతలనుగురించి విచారణలు జరిపారు. ఈవిచారణనవ్యంగా సక్రమంగా సమగ్రంగా జరిగితే, ఈ 700 మంది దరఖాస్తుదారులను గురించిన భోగట్టా యావత్తూ, వారి అర్హత, యోగ్యతలనే గాక, వారి అనర్హత, అయోగ్యతలను కూడా తెలుసుకోకలిగితే, ఈ రెండువారాల పర్యటన ఫలప్రదమైందనే చెప్పవచ్చు. అసలు ఈ దరఖాస్తుదారులలో ముప్పాతికమందినిగురించి ఎన్నికల సంఘం వారికి ఇదివరకే తెల్సిఉంటుంది. స్వయంగా తెల్సిన విషయాలననుసరించినిర్ణయానికి రాలేకపోయినప్పుడు మరొకరి ముఖతా తెలుసుకున్న విషయాలపై వీరు సరియైన నిర్ణయానికి రాగలరనే నమ్మకం మాత్రం ఏముంటుంది?

అభ్యర్థుల ఎన్నికకు విషయ సేకరణ ప్రధానమే కావచ్చు. చాలా అవసరమే కావచ్చు. కాని తెల్సిన విషయాలను బట్టి, సేకరించిన వివరాలను బట్టి ఒక నిర్ణయానికి రాగల సాహసము, నిజాయితీ, ఎన్నికల సంఘాలకు లేనప్పుడు ఇదంతా వృథా శ్రమేఅవుతుంది గదా!

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘం తాను సేకరించిన వివరాలు ఆధారంగా మధ్య రెండు రోజుల్లో అభ్యర్థుల జాబితాలను నికరంచేసి కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదింపనున్నది. ఈ అభ్యర్థుల ఎన్నికలమబట్టే ఈప్రదేశ్ ఎన్నికల సంఘసభ్యుల ఋజువర్తన, ధర్మనిరతి, న్యాయబుద్ధి, యోగ్యత కూడా ఋజువు కావలసి ఉంది. కొన్ని జిల్లాలలో ఎన్నికల సంఘసభ్యులు ఆఖరు క్షణంలోకూడా కొందరిచేత దరఖాస్తులు పెట్టించిన విధం చూస్తే అర్హత, యోగ్యత, సామర్థ్యం నిజాయితీ అభ్యర్థుల ప్రధాన గుణాలుగా ఎంచబడినట్లు కన్పించదు. కొందర్ని మాత్రమే ఈ విధంగా బలవంతపెట్టడానికి గల కారణాలేమో తెలియదు. ఆ నియోజకవర్గాల్లో కాంగ్రెసుకుఅభ్యర్థులు దొరకక్కనా? లేక కాంగ్రెసు ఎవర్ని నిలబెట్టినా నెగ్గడం కష్టం కనుక, గెల్చేవారినే కాంగ్రెసు అభ్యర్థులుగా ఎన్నుకోవడం మంచిదనా?

బ్రిటిష్ ప్రభుత్వాన్ని ప్రతిఘటించే రోజులలో కాంగ్రెస్ వాదుల ఐక్యతను, ప్రజాసామాన్యంపై కాంగ్రెస్‌కు గల ప్రాబల్యాన్ని నిరూపించడానికే ఎన్నికలు ఉపయోగపడుతూ ఉండేవి. అప్పట్లో సమర్థత, అర్హత, అంత విచారణీయాంశాలుగా కన్పించలేదు. "కాంగ్రెస్ పేర గడ్డిపోచనునిల్పినా గెలుస్తుంది" అని నిరూపించడమే అప్పటి ఎన్నికల లక్ష్యం. ఇప్పుడు పరిస్థితులు మారిపోయినవి. ఈ మార్పును గుర్తించే కాంగ్రెస్ తన అభ్యర్థులను ఎన్నుకోవలసి వుంటుంది.

రాష్ట్ర అసెంబ్లీ స్థానానికి పదిహేను, ఇరవై వేల రూపాయలు, పార్లమెంటు స్థానానికి పాతిక ముప్పయి వేల రూపాయిలు ఖర్చు అవుతవని, అట్టి ఖర్చులను భరించు వారినే ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాలు అభ్యర్థులుగా నిర్ణయించేలా కన్పిస్తున్నది. ఎన్నికల కోసరం ఇరవై ముప్పయి వేల రూపాయిలను ఖర్చుచేయగల వారూ అంటే వారు "శ్రీమంతు"లనే చెప్పాలి. అట్టివారు ఈ శాసనసభ సభ్యత్వం ప్రజాసేవా సాధనగ ఎన్నడూ భావించరు. అభ్యర్థులుతమకై తాము, ఎన్నికల ఖర్చును భరించడమే ప్రధాన అవసరంగా ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాలు పరిగణించడం ఎంతమాత్రం సమర్థనీయం గాదు. సమర్థులు, యోగ్యులు అయినవారుఎందరో ఈఖర్చును భరించలేమని దరఖాస్తులు పెట్టుకొని ఉండలేదనే విషయాన్ని కాంగ్రెస్ సంఘాలు గ్రహించాలి. దరఖాస్తులు పెట్టుకున్న వారిలోకూడా అలాంటివారు ఎందరో ఉండవచ్చును. ప్రజల విశ్వాసానికి పాత్రుడై, ప్రజలు ఫలానావ్యక్తితమకు ప్రతినిధిగా ఉండటం తమకు గౌరవమని భావించితే ఎన్నికల ఖర్చును వారే భరించగలరు.

కాకపోయినా ఒక పార్టీతరపున అభ్యర్థిగా నిలబడడం అంటే,ధనాభావం అనేది అడ్డు రారాదు. జాన్ బ్రైస్"ఆధునిక ప్రజాస్వామికములు" అన్న ఉద్గ్రంథంలో చెప్పినట్లు సమర్థులైన, అర్హులైనవార్ని ఎన్నికలలో నిలబెట్టి గెల్పించేందుకే ప్రతి రాజకీయపార్టీకి ఎన్నికల నిధులు అంటూఉంటవి. అసలు ఎవరి ఖర్చులు వారుపెట్టుకొని, ఎన్నికలలో నిలబడి గెలుపొందడానికి ఒక పార్టీ అంటూ ఉండటం ఆ పార్టీ తరపున అభ్యర్థులను ఎన్నుకోవడం అనేదిఎందుకు? ఎన్నికైన తరువాత నేపార్టీలుఏర్పడవచ్చు! ఆర్థికస్తోమతు దృష్టితో అభ్యర్థులను నియమించడం అంటే అర్హులు, యోగ్యులు అయినవాళ్లెందరో వెనుకకు వడిపోవడం జరుగుతుంది.

మరికొందరు దరఖాస్తుదారులకు నియోజక వర్గాలే లభించడం దుర్లభమౌతున్నట్లు కన్పిస్తుంది. వారిని ఏదోఒక శాసనసభకు పంపడం తప్పనిసరి అని ఎన్నికలసంఘం అభిప్రాయపడవచ్చు. కాని అట్టి దరఖాస్తుదారులు తమ నియోజకవర్గాలను వదలి నగరాల్లో స్థావరం ఏర్పాటు చేసుకొని ఇతర వ్యాపకాలలో నిమగ్నులై ఉండిపోవడంవల్ల వారికి నియోజక వర్గాలను వారూ ఎన్నుకోలేకపోతున్నారు. కాంగ్రెస్ ఎన్నికల సంఘంకూడా వారికి నియోజకవర్గాలను ఎన్నలేకుండా ఉంది. ఈ విధంగా ఒకసారి ఎన్నికై నియోజక వర్గాన్ని వదలినవార్ని తిరిగి ఆ నియోజకవర్గాలలోనే నిలబెట్టడం సబబుగాదు; అక్కడి వోటరులకు న్యాయం చేసినట్లూ గాదు. అసలు నియోజకవర్గాల విభజన ప్పుడే అభ్యర్థులు ఎవరెవరున్నది కొంతవరకు నిర్ణయమైపోయి ఉంది కూడా.

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సంఘం నిష్పాక్షికంగా వ్యవహరించి, విజయమే సర్వస్వం అనే భావంతోగాక, నెగ్గిన వారు ఎంతమందిఅయినా వారందరూ పార్టీకీ, ప్రజలకేగాక దేశానికికూడా గౌరవం తేగల వారనే నమ్మకంతో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ప్రతిభావంతులనూ, నిజాయితీ గలవారినీ మాత్రమే తన అభ్యర్థులుగా నిలబెడుతుందని ఆశిస్తున్నాము.

కార్పొరేషన్ కవున్సిలర్లు

మదరాసు, సెప్టెంబరు 29: మదరాసు కార్పొరేషను కౌన్సిలర్లు, ఆల్డర్‌మన్ ఉద్యోగాలకు తేదీని 1952 నవంబరు 1 నుంచి పొడిగించారు.

మౌంట్‌బాటెన్ దౌత్యం.....(9)

కాశ్మీర్ సమస్యపై మండలిలో చైనాప్రతినిధి సియాంగ్ పథకం

ఢిల్లీ - కరాచీ పత్రికల వ్యాఖ్యలు

ప్రభుత్వ భవనం : న్యూఢిల్లీ.
ఆదివారం మార్చి 21, 1948

సియాంగ్ ప్రతిపాదనను ఇండియా పాకిస్తాన్ పత్రికలు ఏ విధమైన విరుద్ధులు వ్రాస్తాయని మేము భావిస్తూ వచ్చామో, ఆ విధంగానే వ్రాశాయి. కాశ్మీర్ సమస్యను సరిగ్గా పరిష్కరించడానికి జరిగిన ప్రయత్నాలలో ఇది మొదటిది అని హిందూస్తాన్ టైమ్సు సంపాదకీయం వ్రాసింది. సియాంగ్ ప్రతిపాదనల్లోని ముఖ్యాంశాలు ఎట్లా వున్నాయంటే ఆత్మగౌరవం శాంతిశాంతుకత్వం వున్న ఏజాతిగాని తిరస్కరించేందుకు వీలు లేనివిగా వున్నాయి అని కూడా ఆ పత్రిక వ్రాసింది. డాన్ పత్రిక ఈ సియాంగ్ పథకాన్ని భద్రతా సంఘం అంతిగా ఖాతిక చేయరాదని దీన్ని ఖాతరు చేయడం అంటే ఒక పక్షం వాళ్ళను వెనుక వేసుకు రావడం, మరో పక్షం వాళ్లను అడుక్కుతోసి వేయడం అయిపోగలదని వ్రాస్తూ, భద్రతా సంఘం పూర్వం ఎంతో వాస్తవిక జ్ఞానాన్ని ప్రదర్శించి వుంది. ఇప్పుడు ఈ ప్రతిపాదనలను గూడా అట్టి వాస్తవదృష్టితోనే పరిశీలించ వలసివుంది అని హెచ్చరించింది. కాశ్మీర్ లో ప్రభుత్వప్రతిపత్తి ఏమిటో అది అద్భుత జవాబుకాక్యం ఎట్లావుం దో నిర్ధరింపబడిన అనంతరం తేల్చవలసిన విషయ మేగాని అంతకుముందుగా తేల్చేందుకు వీలు లేదు అని పాకిస్తాన్ వాదిస్తూ వచ్చింది. ఇప్పుడు గూడా అదేవాదనను అవలంబించి వుంది.

అయితే ఈ వాదోపవాదాల్లోంచి కొత్త సూచన ఒకటి బయటపడింది. హిందూస్తాన్ టైమ్సు పత్రిక తన సంపాదకీయంలో ఈ క్రొత్త సూచనను చేసింది. విర్రాట జేవాన్ గాంధికివున్న దగ్గర సంబంధాన్ని బట్టి ఈ సూచనకు కొంత ప్రాముఖ్యం ఇచ్చి పరిశీలించడం మంచిది. ఆ సూచన ఇది. కాశ్మీర్‌లో జనవాక్యం అనులుజరుప నెంచుతున్నప్పుడు ఏ అధికారిక వేళలో చేరడమూ అన్నది ఒక్కటే విషయం అయ్యేందుకు వీలు లేదు. ఈ విషయంతో పాటు కాశ్మీర్ స్వతంత్రంగా వుండడానికి ఇష్టపడుతుందా? అన్న విషయాన్ని గూడా చేర్చాలి.

సమితి తీర్మానం: ఇండియా తిరస్కృతి

ప్రభుత్వ భవనం న్యూఢిల్లీ,
సోమవారం ఏప్రిల్ 19, 1948

భద్రతా సంఘంవారు గత వారం అంతా అటు పాకిస్తాన్‌కు, ఇటు ఇండియాకు ఆమోదనీయం గావుండే ప్రతిపాదనలు సిద్ధం చేయడానికిగాను, వున్న అన్ని అవకాశాలను తరచి చూచి, లాభంలేక, కొన్ని సిఫార్సులు మాత్రం చేస్తూ ఒక తీర్మానం ఆమోదించారు. నెహ్రూ ఆదిలో ఈ తీర్మానాన్ని పూర్తిగా తిరస్కరించాలనే నిశ్చయం చేసుకున్నారు. మరి ఈ తీర్మానం సియాంగ్ ప్రతిపాదనలకు పూర్తిగా విరుద్ధంగా వున్నదని ఆయన నిన్న మౌంట్ బాటెన్‌కు వ్రాసిన ఉత్తరంలో పేర్కొన్నారు. అంతేకాదు. భారత ప్రతినిధి ఈ విషయమై చేసిన ప్రతిపాదనలనూ గూడా వీరు తిరస్కరించినట్లు కన్పిస్తున్నది. అందువల్ల ఈ తీర్మానాన్ని సంపూర్ణంగా తిరస్కరించడంకన్నా భారత ప్రభుత్వానికి వేరే గత్యంతరం వున్నట్లు కన్పించడంలేదు అని ఆయన ఈ ఉత్తరంలో వాదించారు. అయితే మౌంట్ బాటెన్ అభిప్రాయం మరోవిధంగా వుంది. ఈ క్రొత్త తీర్మానంలో పదరాలు ఎమున్నా ముఖ్యమైనవి వుంటే, అవి చాలా తక్కువగా వున్నాయి. ఈ విషయాన్నే పేర్కొంటూ, మౌంట్‌బాటెన్ నెహ్రూకు ఒక ఉత్తరం వ్రాశారు. సియాంగ్ ప్రతిపాదనలకు ఈ తీర్మానానికి వున్న తేడా లేమిటో ఒక పట్టికగా తయారు చేస్తేను నెహ్రూతో మాట్లాడడానికి వీలుగా సమయానికి తనకు అందజేయవలసిందని వర్మాకు ఒక ఆదేశాన్ని పంపారు.

సమితి తీర్మానాన్ని చూసిన వెంటనే నెహ్రూ దానిని తిరస్కరించడానికే నిశ్చయించుకొని, అట్టి విధంగా అయ్యంగారికి ఆదేశాలను పంప నిశ్చయించుకున్నట్లు ఆ తర్వాతి తెలిసింది. అయితే మౌంట్‌బాటెన్ అడ్డుపడి, తన వాద నైపుణ్యంచేత నెహ్రూ మనస్సునుమార్చి, ఇండియా అభ్యంతరాన్నంతినూ ఆ తీర్మానంలో నాల్గు విషయాలవరకు మాత్రం పట్టేటట్లుగా చూడగల్గారు. ఈ నాల్గు అభ్యంతరాల్లోను మూడు కాశ్మీర్‌లో అబ్దుల్లా పరిపాలనకు సంబంధించినవి. అచ్చట అబ్దుల్లా పరిపాలనను కదిపేందుకు వీలు లేదని ఇండియా స్పష్టంగా చెప్పదలచుకొన్నది. ఈ మూడు అందుకు అనుగుణంగా తీయారు చేయబడినాయి. అదీ కాక ఈ తీర్మానంలో ప్రతిపాదితమైన జనవాక్యనిర్ధారణ సంఘాన్ని ఇండియాలో అడుగుపెట్టనీయడానికి భారత ప్రభుత్వం అంగీకరించిందంటే అందుకు గూడా మౌంట్ బాటనే కారణం.

***

ప్రకటన

పేటెంట్లకు, డిజైన్లకు, ట్రేడ్ మార్కులకు, రిజిస్ట్రేషన్ వగైరాలకు మమ్ము సంప్రదించండి.
THE ACME TRADING Co.,
Chandni Chowk, Delhi-6

ప్రకటన

5/8 హెచ్. పి. "బర్న్డర్" డీజిల్ ఇంజన్లు, 1000 ఆర్. పి. యం. వాటర్ పంపులు. క్షుద్రంమీద వస్తున్న కేశ పైపు మెంట్ల నుంచి బళింపగలవు. వివరములకు కాస్టు నం. 5/1671, C/o ఆంధ్ర పత్రిక, మద్రాసు-1.

కావలెను

రీసిఫోర్డ్సు కాంక్రీటు కట్టడపు పనికి కాపటంచేసిన ఉక్కు తీగ ఫ్యాబ్రిక్ అమ్ముటకు ఒక్కొక్క జిల్లాలోను డిస్ట్రిబ్యూటర్లు కావలెను. కలుపుబడి గల హార్డ్వేర్, సిమెంటు డీలర్లు, డిస్ట్రిబ్యూటర్ షిప్ కావలసిన ప్రదేశము తెలియబరచుము, బ్యాంకు, ట్రేడ్ రెఫరెన్సులతో పాటు పేరు దగ్గర అడ్రెసుకు ప్రాయగోదగును. కాస్టు నం. 5/1764 C/o ఆంధ్ర పత్రిక, మద్రాసు.

దక్షిణ రైల్వే

1990 ఇండియన్ రైల్వేస్ అక్టు IX సెక్షన్లు 55, 56 క్రింద వేలం అమ్మకపు నోటీసు

ఇందు మూలమున తెలియ పరచునదేమనగా, కొల్లు కొటాస్సులో డెలివరీ తీసుకొనబడక పడియుండిన దిగువ తెలిపిన సరుకులను ఈ లోపుగా రైల్వే వారికి చెలించవలసిన చార్జీలన్నీ కట్టనైనా చెల్లించి డెలివరీ తీసుకొనక పోయినయెడల 1951-వ సం॥ అక్టోబరు 15-వ తేది ఉదయము 10 గంటలకు బహిరంగ వేలములో అమ్మబడును. కొనదలచిన వారు, కొల్డ్ కొటాస్సు సుద్దు ఏజంటుకు ముందుగా తెలియపరచి, మొత్తములలోను సాధ్యత గురించియన్న స్థితి పడుటకుగాను, కట్టనైన మెంటును కొల్లు కొటాస్సులో పని వేళలలో ఎప్పుడైనను తనిఖీ చూసుకొనవచ్చును. ఆ విధముగా తనిఖీ చూచుకొనుటకు అనుమతింప వలసిందిగా కొల్లు కొటాస్సు సుద్దు ఏజంటుకు ఇన్స్ట్రక్షన్సు యివ్వబడినవి.

కట్టనైనా మెంటు: 86 కట్టలు ఎండు కెట్టినవోర్లు, రైల్వే మార్కులు 938. 10-8-51 తేదీ కోట పూర్ సెంట్రల్ సుద్దు పెర్మునుండి చెరినవి.

సరకులు: సొమ్ము వగదుగా చెల్లించవలెను.

పాట కొట్టివేయబడిన తరువాత, సరకుల వివరణలోను, తూకములోను పొరపాట్లతో గవా ఏ కారణముచేత గూడ కొనుగోలుదారు తమ్ము చెల్లించుటకు గాని సరుకులను డెలివరీ తీసుకొనుటకు గాని నిరాకరించుటకు వీలు లేదు.

కే ఎల్ క్రాఫర్డు,
చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు,
29-9-1951. మద్రాసు.

కార్ బైడ్
గాస్ లాంతర్లు
(కడవటి కన్నెపూ గడువు)

కొత్త లాంతరు. ధరలు ఆఖరుపారి తగ్గింపబడినవి. 10 సంవత్సరములు గ్యారంటీ.

రిజిస్టర్డు డిజైను.

దేదీప్యమానమైన వెలుతురు నిచ్చును. వెంటనే ఆర్డరు యివ్వండి. ఇంతి తక్కువ ఖరీదుకు ఇతరచోట్ల దొరకవు. వెల రు 18/- పోస్టేజబగైరా రు॥ర్/-లు మూడు వారాల తరువాత ఖరీదు రు 36/-లు అవుతుంది

Midland Trading Co. Ltd
P Box No. 16605, Calcutta 4.

విజయ సింధూరము
(రిజిస్టర్డు)
స్త్రీ లంహోర్ఫియా. కుసుమ ధూళులను హరించును.
తులము రు 4-0-0
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హైదరాబాదు ఏ ఆంధ్రా

"నెహ్రూ సూచనే అభ్యర్థుల ఎన్నికకు ప్రాతిపదిక"

మద్రాసు ప్రతినిధుల ఎన్నిక: సంజీవరెడ్డిగారి ప్రకటన

మదరాసు, అక్టోబరు 1: వచ్చే ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులను నియమించటంలో కాంగ్రెసు అధ్యక్షుడు పండిట్ నెహ్రూగారు చేసిన సూచనలను అతురశః అమలు చేస్తాను. అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవ రెడ్డిగారు నేటి ఉదయం ఆంధ్రపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ చెప్పారు. అల్లాబక్స్ శ్రీనిఅభ్యర్థిగానియమిస్తారా అని అడిగగా అది సాధ్యపడదేమో అన్నారు. ఎందువలనంటే మొత్తం 16 గురు స్త్రీలు దరఖాస్తులు చేశారని జాగరూకతతో అని చెప్పేతూ॥ గోదావరినుంచి ఒక స్త్రీ కూడా దరఖాస్తు చేయలేదని కర్నూలు విశాఖపట్నం స్త్రీ కాకుండా జిల్లాలనుంచి అసలే స్త్రీలనుంచి దరఖాస్తులు రాలేదని వీలైనంతవరకు దరఖాస్తుదార్లనుంచి స్త్రీలు ఉండేట్లు చూస్తామన్నారు. స్వతంత్ర అభ్యర్థిగా పత్రికా సర్వ శీలము గలవారు నిలుచుంటే కాంగ్రెస్ అభ్యర్థుల్ని పోటి పెట్టరాదని అడిగగా వారిలా అన్నారు.

"ఎవరుగాని కాంగ్రెస్ ప్రధాన పత్రికపై సంతకం చేయాలి ఎన్నికల ప్రణాళికను పార్లమెంటరీ కార్యక్రమాన్ని అంగీకరించాలి".

మదరాసు నగరంనుంచి అభ్యర్థుల నిర్ణయానికి భాషావారి ప్రాతినిధ్యాన్ని ఎంతవరకు అమలు చేస్తారని అడుగగా ప్రతిభాషనుపరించి అభ్యర్థులను యే భాషకు చెందినవారినైనా నిర్ణయిస్తామన్నారు. తెలుగువారు గనక ఎక్కువ ప్రతినిధి పంతులుంటే పగకంటే ఎక్కువ కష్టాలే కాకుండవని లేక ఆంధ్ర అభ్యర్థి తమిళ అభ్యర్థి ఉన్నప్పుడు ఆంధ్రునికన్న తమిళుడు మెరుగని తోచినపుడు భాష అవధులను దాటి నిర్ణయం చేస్తామన్నారు. అభ్యర్థుల జాబితా ఎప్పుడు ప్రచురిస్తారని అడగగా రేపు ఉదయం 8 గంటలకు కాంగ్రెస్ భవనంలో తమిళ ఆంధ్రకాంగ్రెస్ సంయుక్త పార్లమెంటరీబోర్డు సమావేశం జరుగనలదనీ అందులో మదరాసు అభ్యర్థుల్ని చూస్తామని చెప్పారు. 6 వ తేదీ శాదు ఎన్నుకొన్నటువంటి అభ్యర్థులకు జాబు బ్రాస్తామన్నారు. విషయం రేపుమీరే తప్పకుండా ఉంటే విధిగా అభ్యర్థుల జాబితాలను పత్రికలకు యిస్తామన్నారు.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని గూర్చి అడగా నెల్లూరులో చేసిన తీర్మానంతో ఆంధ్రకాంగ్రెసుకు సర్వత్రం ప్రస్తుతం తీరిపోయిందన్నారు.

మదరాసునుంచి యీ క్రిందివారు కాంగ్రెస్ అభ్యర్థిత్వానికి దరఖాస్తులు చేసియున్నారు

అసెంబ్లీ:- మైలాపూరు పడ్లమన్నాటి దామోదరరావు. మదరాసులో ఎక్కడైనా పళ్లాపల్లి శంకరశాస్త్రి, డా॥ కె. బి. స్వామి పత్రిపాల వెంకట్రామ్ (హార్బరు) శ్రీ గుంటూరు నరసింహారావు, శ్రీ తిట్టారాఘవాచారి గార్లు కొన్నిలకు శ్రీ దామోదరకృష్ణమూర్తి శ్రీ కే. బి. బి. స్వామి శ్రీ భోగరాజు వెంకటరత్నం శ్రీ సు తి బి. కామేశ్వరమ్మగార్లు పోటు కొన్నిలకు:-

శ్రీ పంచాగ్నుల సూర్యనారాయణ శ్రీ శేషలెంక శింభుప్రసాద్, శ్రీ జి. బి. కృపానిధిగార్లు.

తొలి ఘట్టం

మదరాసు, అక్టోబరు 1: రానున్న జనరల్ ఎన్నికలకు సంబంధించిన, కార్యక్రమంలో ప్రదమఘట్టం ముగిసింది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘం ఆంధ్ర ప్రాంతంనుండి అసెంబ్లీసభ్యులు పార్లమెంటుసభ్యులు కావుతూ పంపుకున్న ధరఖాస్తుదార్ల పరిశీలనము ముగించుకొని ఇవ్వాళ ఉదయం మదరాసుకు తిరిగి వచ్చారు

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు సంఘానికి అసెంబ్లీలోని 148 (121 జనరలు 22 రిజర్వు) స్థానాలకు 522; పార్లమెంటులోని (28 జనరలు 5 రిజర్వు) స్థానాలకు 78; లెజిస్లేటివు కవున్సిల్ సభ్యత్వానికి 56; కవున్సిల్ ఆఫ్ స్టేటు సభ్యత్వానికి 5 దరఖాస్తులు వచ్చాయి.

ఎన్నికలసంఘంవారితో బాటుదరఖాస్తుదార్లు, వారి మంగుదార్లు కొన్ని వందలమంది వచ్చారు. నేటి ఉదయం ప్రదేశ్-కాంగ్రెసు కార్యవర్గం సమావేశం జరిగినసంజీ వరెడ్డిగారిఇంటిముందు చెరినజనాన్ని, వారిహావాలను కంట్రోలు చేయుటకు ట్రాఫిక్ పోలీసులు రావలసివచ్చింది

ఎన్నికల సంఘంవారు రేపటినుండి అభ్యర్థుల నిర్ణయాన్ని చేయగలరనీ, అభ్యర్థుల పట్టిని 4వ తేదీన ప్రచురించగలరనీ తెలుస్తోంది.

కాంగ్రెస్ అభ్యర్థులుగా మేధావులెవరూ ఖాదరస్తు పెట్టలేదు

విజయవాడ, అక్టోబరు 1: ఆంధ్ర కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డువారు విశాఖనుండి గతరాత్రి మద్రాసు వెళ్లేటప్పుడు, యీ స్టేషన్ వద్ద చాలా మంది కాంగ్రెసు వాదులు వారిని కలుసుకొన్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు సంజీవరెడ్డిగారు మా విలేఖరితో మాటలాడుతూ, పేరొందిన మేధావులెవరూ కాంగ్రెసు టిక్కెట్టుకోసం దరఖాస్తు పెట్టకపోవడం విచారకరమని, అయినా ఎనిమిదవ శాసనసభ అభ్యర్థుల జాబితాలో కొందరు మేధావులను చేర్చుటకు కాంగ్రెసు ప్రయత్నిస్తుందని చెప్పారు

కాంగ్రెసు టిక్కెట్టుకు దరఖాస్తు పెట్టినవారిలో 25 యేండ్ల వయస్సు నిండినవారు ముగ్గురు ఉన్నారని, అయోగ్యులని తిరస్కరించడం విషయం చెప్పగా, ఆ ముగ్గురు ఆశ్చర్యమను, అశాంతగము పొందారని రెడ్డిగారన్నారు.

ఇతర నియోజకవర్గాలకు చెందినవారు, తమ నియోజకవర్గాలనుండి దరఖాస్తు పెట్టారని, కొందరు అభిప్రాయపడినట్లు నిజమేనని రెడ్డిగారు ఒప్పుకొన్నారు. కాంగ్రెసుటిక్కెట్ కోసం అయిదుగురు జమీందారులు దరఖాస్తు పెట్టారని, వారిలో యిద్దరు ముగ్గురిని ఎంపికడం జరుగవచ్చునని వెల్లడించారు.

ఆంధ్ర ప్రజాపార్టీ కార్యవర్గ సమావేశం

మదరాసు, అక్టోబరు 1: ఆంధ్ర ప్రజాపార్టీ కార్యవర్గం నిన్న పూయంత్రము శ్రీ ప్రకాశంపంతులు గారి వసలో సమావేశమై ఇటీవల కలకత్తాలో ఆచార్య కృపలానీ అధ్యక్షతను సమావేశమైన కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ కార్యవర్గ తీర్మానమును బలపరుస్తూ ఒక తీర్మానం చేశారు.

ప్రజాపార్టీ పూర్వంలాగా మామూలుగా పనిచేయాలని, దాన్ని రద్దు చేయవలసిన ప్రశ్నే లేదని ప్రజాపార్టీ కార్యవర్గం నిశ్చయించింది

॥ భా॥ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా జాబాలదారీల హోదాన నిర్వహించుటకు అసమర్థుడని నిర్ణయింపబడిన శ్రీ కళా వెంకట్రావు గారిని తిరిగి మంత్రివర్గంలో ముఖ్యమంత్రి శ్రీ కుమారస్వామిరాజా గారు చేర్చుకోడం యీ కమిటీ గర్హిస్తోంది.

శ్రీ కళా వెంకట్రావుగారు చేరియున్నటువంటి మంత్రివర్గంకల ప్రభుత్వము ఎన్నికలను న్యాయంగాను నిష్పాక్షికంగాను జరపడం అసంభవమని యీ కమిటీవారి నిశ్చయాభిప్రాయం.

కనుక మదరాసు మంత్రివర్గమును వెంటనే రద్దుచేయవలసిందనిన్నీ పంజాలులో చేసినట్లు న్యాయమైన నిష్పాక్షికమైన ఎన్నికలు జరిగేనిమిత్తం రాష్ట్ర ప్రభుత్వాధికారమును గవర్నరుకు ఒప్పగించవలసిందనిన్నీ యీ కమిటీ కోరుతున్నది. ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర నిర్మాణముకొరకై స్వామి సీతారాం గారు ఆచరించిన ఉపవాసదీక్షకై యీ కమిటీవారు తమ కృతజ్ఞతా పూర్వకమైన వార్షనును తెలియజేస్తున్నారు.

ఆంధ్రులకు మదరాసు నగరంపై ఉన్నటువంటి న్యాయమైన హక్కులను పదులకోవలసిన సోక్కు వక్కొణించెడి జేలిపి రిపోర్టును ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికై ప్రమాణంగా స్వీకరించకూడదని యీ కమిటీవారు అభిప్రాయపడుతున్నారు శ్రీ టి. ప్రకాశంగారు అప్పుడప్పుడు యీ విషయంలో పెల్లడించియుండిన అభిప్రాయధోరణికి ఆంధ్రులకు న్యాయమైన గౌరవప్రదమైన కర్తృత్వముగా యీ కమిటీ ఆమోదించుచున్నది.

సమావేశానికి వర్కింగ్ హాలులో విశ్రాంతి తీసుకుంటున్న శ్రీ ప్రకాశం పంతులుగారు డాక్టర్ల అనుమతితో ప్రత్యేకంగా వచ్చి అధ్యక్షతన వహించారు. కార్యవర్గ సభ్యులు శ్రీ బి. రామకృష్ణారెడ్డి, సర్దార్ నాగప్ప, డా॥ టి. వి. యస్. దేవపతిరావు, కొమ్మారెడ్డి సూర్యనారాయణ, వై. అదినారాయణరెడ్డి, ముదిలి వెంకటేశ్వరరావు, కె. లింగరాజు, సాళెటి గురువులు, పి. సుబ్బరామదాస్, పడింపల్లి వరసింహారావు, వి. యస్. మూర్తి గార్లు ప్రత్యేకాహ్వానంపై శ్రీ జి. నారాయణస్వామి (ధర్మవరం) ఆర్. వెంకటరెడ్డిగార్లు హాజరయ్యారు.

కార్యవర్గ సమావేశంముందు యీ సందర్భమున జిల్లాలనుండివచ్చియున్న ప్రజాపార్టీ కార్యకర్తలు షుమారు పందుమంది సమావేశమై జిల్లాలలో (ప్రజాపార్టీ నిర్వాణం, ఎన్నికల ప్రచారంగూర్చి చర్చించారు

తరువాత కార్యవర్గం సమావేశమై ఎన్నికలలో అభ్యర్థులను నిర్ణయించుటగూర్చి చర్చించారు.

ఎన్నికలు: రైతుకూలీ ప్రజాపార్టీ అభ్యర్థులు

ఎన్నికలలో అన్ని స్థానాలకు ఆంధ్రరైతు కూలీ ప్రజాపార్టీ పోటి చేయవలిసియుంచిందనీ, విజయవాడలో జరిగిన ఆంధ్ర రైతు కూలీ ప్రజాపార్టీ కార్యవర్గ తీర్మానాన సారం, జిల్లా పార్టీలు తమ జిల్లాలోని రాష్ట్ర శాసనసభ యూనియన్ పార్లమెంటు స్థానాలకు-అభ్యర్థుల జాబితాలను, అక్టోబరు 10వ తేదీలోగా రాష్ట్ర పార్టీ కార్యాలయానికి పంపబలెనని, కార్యదర్శి, పన్నపనేని వెంకట సుబ్బయ్యగారు తెలుపుతున్నారు.

వాణిజ్య పంటలబిల్లు సెలెక్టు కమిటీ సమావేశం వాయిదా

మదరాసు, అక్టోబరు 1: మదరాసు మంత్రివర్గ సమావేశం ఈ దినం ముఖ్యమంత్రి శ్రీ పి. యస్. కుమారస్వామి రాజాగారి అధ్యక్షతను జరిగింది. ఈ నెల 5, 6 తేదీలలో జరుగుటకు వెనుక నిర్ణయమైన అభివృద్ధి పన్ను వాణిజ్య పంటల అభివృద్ధి పన్ను బిలుల సెలెక్టు కమిటీ సమావేశాన్ని ఆ బిల్లులగూర్చి పునఃపరిశీలన చేసే నిమిత్తం వాయిదా వేయటానికి క్యాబినెటు నిశ్చయించిన ఏని తెలుస్తోంది.

ప్రదేశ్ కాంగ్రెస్‌లకు నెహ్రూ ఆదేశం

1 వ పేజీ తరువాయి

అచ్చమైన కాంగ్రెసు వాదులందరికీ స్వాగత మివ్వడానికి మనము ఎప్పుడూ సిద్ధమే. అని వారిరూపంగా నేగాక కర్మజా కూడా బుజువు చేస్తూ, ప్రజల మనస్సులలో నుండి ఇటువంటి దురభిప్రాయాలను దూరగించాలి కాంగ్రెసునుండి నిష్క్రమించిన వారిని తిరిగి తమలో చేర్చుకోవడమే గాక, మళ్ళీ ఎవరి కార్యస్థానాలను వారికి అప్పగించడానికిసిద్ధం గావున్నామంటూ యు. పి. సి. ఇచ్చిన ఒక తీర్మానం చేసింది. పండిట్ నెహ్రూ ఈ తీర్మానం ప్రస్తావన తెచ్చి ఇదేవిధానాన్ని ఇతరత్రా కూడ అవలంబించడం మంచిదని, కాంగ్రెసు తాలూకు నిబంధనలేవైనా ఇంగుకు అడ్డువస్తే, వాటిని సవరించవచ్చునని సూచించారు. తర్వాతి "జనసంఘాన్ని" గురించి ప్రస్తావిస్తూ కొందరు కొందరు కాంగ్రెసు సభ్యులు తాము ఏ హిందూ మహాసభలో, లేక అటువంటి ఏ ఇతర మతసంస్థలో చెందిన సభ్యులవలె వ్యవహరించడం తాను గమనించానని, ఇటువంటి ఒక కాంగ్రెసు సభ్యుడు కాంగ్రెసునుంచి నిష్క్రమించగానే "జనసంఘం"లో చేరిపోవడం తీవ్ర విషయం కల్గించిందనీ పండిట్ నెహ్రూ అన్నారు.

అర్థికంగాను ఇతర విధాలుగాను, ఎంతో బుద్ధిగు ఉన్నప్పటికీ, హిందూ మహాసభ, రామరాజ్య పరిషత్తు, ప్రజల దృష్టిని అంతగా ఆకర్షించలేని వున్నది స్వప్నం. కాని కొత్తగా పాపించబడిన ఈ జనసంఘం, పైకి ఉదారమైన ఆశయాలతో పనిచేస్తున్నట్లు నటిస్తూ ఉండడంవల్ల, కాంగ్రెసుకు అది ఈ పై పెట్టిన రెండు సంస్థల కంటే బలీయమైన ప్రతిస్పర్థిగా నేతియారయ్యేటట్టు వుంది. ఏదేలా వున్నా, ఈ జనసంఘం సంకుచితమైన మతిదృక్పథం గల సంస్థ అనేది నిస్సంశయం. ఇటువంటి మతిసంస్థలు ప్రాబల్యం సంపాదించుకుంటే దానివల్ల దేశానికి కీడు మూడిట మేతప్పమరో ప్రయోజనం లేదు కాబట్టి, ఇట్టిమతితత్వం ఎప్పట ఏరూపంలో తలయెత్తినా దానిని ప్రతిఘటించడం మనవిధి కాంగ్రెసు కమిటీలను పునర్నిర్మించే టప్పుడు ఈ విషయాన్ని గూడా దృష్టిలో పెట్టుకొని పునర్నిర్మించాలి." అని పండిట్ నెహ్రూ సూచించారు.

ఆంధ్రరాష్ట్రం: భారత ప్రభుత్వ వైఖరి వివరణ

(1 వ పేజీ తరువాయి)

యే పర్యవసానం దిగినా, మా ఉద్యమం దెబ్బతింటుంది. సత్యాగ్రహి సహనాన్ని కోల్పోవరాదు."

సత్యాగ్రహం విరమించి అప్పటికి ఆదుర్దాపడలైనా, ఆంధ్రరాష్ట్రావతరణ సూచనలేమీ కన్పించనందుకు తన మనోవేదనను వ్యక్తపరుస్తూ సెప్టెంబర్ 25 స్వామి సీతారాం, ఆచార్య వినోబా భావేకు తంతిపంపిన సంగతి పాఠకులకు విదితమే. ఆ తంతికి, సమాధానమే, గత రాత్రి వినోబా భావే నుంచి, స్వామీజీకి వచ్చినదంతి.

స్వామీజీ రేపు విశ్రమక్రమం చెడుతున్నారు. అక్కడ గాంధీ జయంతుత్సవాలలో పాల్గొని, అక్టోబర్ 2 వ తేదీ సాయంత్రానికి యిచ్చటికి తిరిగివస్తారు. (యు. పి. ఐ.)

నెహ్రూ, రాజన్‌బాబులకు స్వామిసీతారాం లేఖ

గుంటూరు, అక్టోబరు 1: "అన్ని వర్గాలవారి అనుమతి పత్రాలు అందేలోగా, తమకు శాసనరీత్యానూ ప్రభుత్వ పరంగానూ ఆంధ్రరాష్ట్ర విభజనకు అవసరమయిన చర్యలను అమలు జరుపు పూనుకోవచ్చును. ఆంధ్రరాష్ట్ర విభజన జరుగాలంటే అందుకు సంబంధించిన అన్ని వర్గాలవారూ ఏకాభిప్రాయం కుదుర్చుకొని, అట్టి ప్రతిపాదనను తమకు అందజేస్తేనే అట్టిది సాధ్యమని భారత ప్రధాని నెహ్రూగారు పట్టినపట్టు మూలంగానే ఆంధ్రరాష్ట్ర విభజనలో యింత ఆలస్యం జరుగుతున్నది. ఈ విధంగా నెహ్రూగారు పట్టు పట్టినందువల్ల, యీ అదను చూచికొని కేరాలు ఆజేవారికేఎక్కువ నష్టం చేసినట్లు అయి అసమాజ పరిస్థితులు ఏర్పడుతున్నాయి." అని స్వామీజీ సీతారాం నెహ్రూగారికి, కే పబ్లిక్ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాదుగారికి గత 27 వ పంపిన లేఖలో పేర్కొన్నారు. ఈ లేఖాంశాలను స్వామీజీ నేడు బహిరంగపరచారు. దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారు బోగడ ఆంధ్రరాష్ట్ర వుద్యమ సందర్భంలో ప్రకటించిన కరపత్రాన్ని గూర్చి కూడా ప్రస్తావిస్తూ, 1937-38 లో మద్రాసు ముఖ్యమంత్రిగావున్న శ్రీమాన్ సి. రాజగోపాలాచారిగారు ప్రత్యేక రాష్ట్ర స్థాపనకు ఆంధ్రుల అర్హతను గుర్తించి వున్నారనే విషయాన్ని స్వామీజీ తమ లేఖలో పేర్కొన్నారు.

స్వామీజీ తాను గత 26వ ఆచార్య వినోబాభావేకు పంపిన తంతిపాఠాన్ని అందుకు వినోబాజీ యిచ్చిన సమాధానాన్నికూడా స్వామీజీ నేడు బహిరంగ పరిచారు.

గుంటూరు, అక్టోబరు 1: ప్రాయోపవేశ పరిణామాలనుండి స్వామి సీతారాంగారు యిప్పటికి కారీరకంగా కోలుకొన్నారు బసవయ్య, దుర్గాంబ గార్లుమాత్రం యింకా అశాంతోన్మాదం పడలేదు. (స్వ. వి.)

శివరాంపల్లిలో గాంధి జయంతి ఉత్సవాలు

స్వామీజీచే ఉపక్రమణ

హైదరాబాదు, సెప్టెంబరు 29: సంస్థాన కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు స్వామి రామానందతీర్థగారు నిన్నటి దినం శివరాంపల్లిలోని పరోపకారోదయ కేంద్రమందు గాంధీజయంతి వారోత్సవాలకు శ్రీకారం చేశారు.

ఈ వారం కార్యక్రమంలో సామూహికంగా నూలు వడకడమూ పెద్దయెత్తున గ్రామాలను శుభ్రపరచడమూ, మొక్కలు నాటడమూ మొదలైనవి ముఖ్యమైనవి.

ఈ పరోపకారోదయ కేంద్రానికి సొంతంగా ఒక పసుపులశాల, ఒక వైద్యశాల, ఒక పాఠశాలా ఉన్నాయి 35 ఎకరాల భూమికూడా వుంది నూతులనీటి ఆదరువుతో ఆ భూమిలో మెట్ట, మాగాణి పంటలు రెండూ సాగు చేస్తున్నారు.

చేతి కాగితం పరిశ్రమ, చేతిగానుగ యంత్రాల్లో నూనె తీయడమూ, రేనె టీగల పెంపకమూ, పడ్డంగమూ, కమ్మరమూ ఇత్యాదులు ఆ కేంద్రంలో జరిగే యింకా కొన్ని పనులు.

గాంధి జయంతి

కై. యం. వి. వి. మైలాపూరులోని యాజమాన్యమున రేపు 2 వ తేదీన రాయపేట హైరోడ్డు నం 4/47 గృహమందు గాంధి జన్మదినోత్సవం జరుపబడుతుంది. శ్రీ వి. టి. రంగస్వామి అయ్యంగారు ప్రసంగిస్తారు. గౌ॥ హెచ్. సీతారామ రెడ్డిగారు అధ్యక్షతవహిస్తారు. చిత్తూరు వాస్తవ్యులు శ్రీ టి. శ్రీనివాసరాఘవాచార్యాగారు రామాయణం ద్వారా మహాత్ముని జీవితమందు గుణపాఠము గూర్చి తమిళములో ఉపన్యసిస్తారు.

హిందూ యువజనమండలి

పై సంఘం యాజమాన్యమున ఆచారప్రకారవిధిలో రేపు 2 వ తేదీ గాంధి జన్మదినోత్సవం జరుగును.

ఆహార ధాన్యాల ధరల తగ్గింపు

నాల్గు పారిశ్రామిక పట్టణాలలో నిన్నటినుంచి అమలు

మదరాసు, అక్టోబరు 1: సెప్టెంబరు 30వ తేదీనుండిమదరాసు రాష్ట్రంలో గల నాలుగు పారిశ్రామిక పట్టణాలైన మదరాసు, మధురై, విశాఖ, కోయంబత్తూరులందు బియ్యము గోధుమల ధరలు వెనుక ఆగస్టు పూర్వం ఉండిన ధరలకు తగ్గిస్తూ ప్రభుత్వంవారు ఉత్తరవు చేశారు.

కేంద్ర ప్రభుత్వం 40 వేల టన్నుల వరకు బియ్యానికి ఒక లక్షా యిరువది వేల టన్నులవరకు గోధుమలకు రాష్ట్ర ప్రభుత్వానికి పన్నిడికి వాగ్దానం చేసిన పైకం పొందాలంటే ఈ విధంగా పైన తెలిపిన పారిశ్రామిక పట్టణాలలో ధరలను రాష్ట్ర ప్రభుత్వం యిప్పుడువిధిగా తగ్గించుటకు అంగీకరింపవలసి వచ్చింది.

బియ్యంధర మదరాసు నగరంలో మొదటిరకం ఉప్పుడుబియ్యం వచ్చిన బియ్యం రెండూ పడి 1 కి. 0-12-5 నుండి 0-11-9 లకు, రెండవ రకం 0-9-9 నుండి 0-9-8 లకు గోధుమలు 0-12-10 నుండి 0-9-2 లకు ప్రభుత్వం యిప్పుడు తగ్గించి యున్నది.

విశాఖపట్నం మొదటిరకం బియ్యం మణుగు 1 కి రూ 16-13-4 చిల్లర ధర 0-11-8 రెండవ రకం మణుగు 1 కి రూ 16-1-8 చిల్లర ధర 0-10-9 అయి ఉంటుంది. విశాఖలో గోధుమల ధర మణుగు 1 కి రూ 15-1-1 చిల్లర ధర 0-10-0 అగును.

రాష్ట్రంలో ఆగస్టు 12వ తేదీనాటి నుండి పారిశ్రామిక పట్టణాలలోను యితర స్థలాల్లోను గోధుమ ధరను ప్రభుత్వం పెంచిన కారణముగా గోధుమల కొనుగోలు రాష్ట్రం మొత్తంమీద దాదాపు సగభాగము తగ్గిపోయింది. మదరాసు ప్రభుత్వం వారు పారిశ్రామిక పట్టణాలలో ఆహార ధాన్యాలు తక్కువ ధరకు అమ్మగలేక కేంద్రప్రభుత్వం సబ్సిడీ యివ్వగలదని చెప్పినందున యీరీతిగా ధరను ప్రభుత్వంవారు తగ్గించారు.

కాపేరి స్పిన్నింగ్ అండ్ వీవింగ్ మిల్సు లిమిటెడ్.
మదరాసు.

ఇందు మూలమున తెలియపరచునదేమనగా, పై కంపెనీ వాలవ సాధారణ సర్వసభ్య సమావేశము మద్రాసు, సెకండ్ లైన్ బీచ్‌లోనున్న కంపెనీ రిజిస్టర్డు ఆఫీసునందు 1951 అక్టోబరు 18-వ తేదీ గురువారము ఉ 11 గం. లకు దిగువ కార్యక్రమము జరుపుటకు జరుగును.

1. పాలీసా లెక్కలు, డైరెక్టర్ల నివేదిక అందుకొని విచారించుట.
2. కంపెనీ ప్రిఫరెన్సు షేర్లమీద డివిడెండు డిక్లేరుచేయుట.
3. డైరెక్టర్ల పదవినుండి విరమించుచున్న వారి స్థానే డైరెక్టర్లను, అదనముగా మరియొక డైరెక్టరును ఎన్నుకొనుట.
4. ఆడిటర్లను నియమించి వారి పారితోషికము నిర్ణయించుట.
5. మీటింగులో దర్శింప బడదగిన ఏదైనా ఇతర విషయము.

కంపెనీ సభ్యుల రిజిస్టరు, షేర్ ట్రాన్సఫరు పుస్తకములు 2-10-51 నుండి 18-10-51 వరకు రెండురోజులు సహా మూసియుంచబడును

(బోర్డువారి అనుమతిని)
యునైటెడ్ ఇండస్ట్రీస్ (పుగుళ్కోట) లిమిటెడ్.,
పి సూర్యనారాయణ,
మేనేజింగ్ డైరెక్టరు, మేనేజింగు ఏజంట్సు, 28-9-51.

ధాతువర్ధని

ఇక్షిసిద్ధమైనది ఎక్కిళ్లకైనా, కాళ్ల నొప్పులు, బలహీనత, గుండెదడ, మేహము, విక్కాక, అతిమూత్రం మొ॥ బాధించి ఇంద్రియమును వృద్ధిపరచి అధిక సంతోషగుణ కలిగిస్తుంది. పీపా రు 4-12, పి. పి. రు. 0-14-0.

వైద్య దూతబంటు సుబ్రహ్మణ్యం
ఇండియన్ మెడికల్ హౌస్
బకింగ్ హాంపేట - విజయవాడ 2.
(అక్కి జాతీయ పత్రిక)

జ్వర సూచనా?

Special Concession
GUARANTEE 3 YEARS.

5 Jewels Chrome 32/ Rolled Gold 37/
7 Jewels Chrome 37/ Superior 39/
15 Jewels Chrome 44/ Rolled Gold 48/

5 Jewels Chrome 28/- Rolled Gold 33/-
7 Jewels Chrome 32/- Superior 36/-
15 Jewels Chrome 43/- Rolled Gold 48/-
15J Waterproof 60/- Rolled gold 70/-

5 jewels Chrome 21/ Rolled Gold 24/
15 jewels Chrome 44/- Rolled Gold 54/
Pocket watch RAILWAY TIME KEEPER
PRICE Rs. - 11/- SUPERIOR Rs. 16/-
SAMORD PEN 6/- SUPERIOR 9/-
Postage extra Free on order for two
SOLAR WATCH CO.
POST BOX NO 6780 CALCUTTA 7



ఆ నిద్దరు ఇంకా ఓనమాలు అగమ్య గోచరంగానే వున్నవి. అయితే తప్పుచెప్పినప్పుడల్లా, కిసకిసమంటూ, గుసగుసలాడుతూ మిమ్మ ఏవిధంగా బుట్టలో పేనుకోవాలో ఆ బాలకు పూర్తిగా తెలుసును. ఆమె దేహం ఎంత చురుకుగా ఉందో మనస్సుగూడ అంత చురుకుగా ఉందంటే మీరు నమ్మండి వాళ్లఅమ్మ నాకు నిద్దరు ఆహారం యిస్తున్నప్పటినుంచీ, ఆ నిద్ద ఎంత కళకళ లాడుతూ ఆరోగ్యంగా వున్నదో మీరు గ్రహించారంటే అది చిన్న విషయం కాదని తెలుస్తుంది.

ప్రశస్తమైన ఆహారం బిడ్డలను ప్రశస్తంగా పెంచుతుంది

సోల్ ఏజంట్లు:
గ్రహామ

బాలెంతల పుష్టికి శక్తివర్ధకమైన ఔషధం

రక్తోజ్

దక్కన్ ఆయుర్వేదాశ్రమ ఫార్మసీ లిమిటెడ్

ధర 4 oz రు 2-4-0, 12oz. రు5-8-0

ఆంధ్ర జిల్లాలకు సోల్ ఆర్గనైజరు

శ్రీ సి. కె. మూర్తి, బకింగ్‌హాం పేటబెజవాడ

తత్వనారాయణ మెడికల్ స్టోర్సు,

పెనుగొండ



మలేరియా

మానవుల ప్రాణము లపహరించు మహామారి

ఈ సంవత్సరం కనీసం 30 కోట్ల ప్రజలు మలేరియాతో బాధపడుతుంటే, వారిలో కనీసం 30 లక్షలమంది మరణిస్తారు.

క్వినా!

చవకైనది

గత 130 ఎండ్లుగా మలేరియా చికిత్సకు క్వినా ముఖ్యాధారంగా ఉంది. రోజుకు 1 నుంచి 1 3 గ్రాముల (15 నుంచి 20 గ్రెయినులు) క్వినా 7 రోజులవరకు వేస్తే అది మలేరియా రాకుండా కాపాడి వసూరు చేస్తుంది

తిరిగి తిరిగి వచ్చే మలేరియాను పూర్తిగా నయం చేసేందుకు క్వినైన్ 14 రోజులు వేసిస్తే ఉత్తమంగా పని చేస్తుంది. ఇది క్వినైన్ పర్ పేడ్, పెంటా క్విన్ పాస్పేటుల మిశ్రమము

E 1

మదనకామేశ్వరలేహ్యం

ఇది మేహములు, ఏకాంత, నిస్త్రాణ, శుక్లనష్టము, అతిమూత్రము, మొదలగు వాటిని అందించి, మంచి బలమును వీర్య వృద్ధిత్వమును కలిగించుటలో అద్భుత మైనది 2 డబ్బీలు రాలును 20 తులముల డబ్బి రు 2 పోస్టేజి ప్రత్యేకము

పి సి ఏ అండ్ కంపెనీ,

ఆయుర్వేద మహాజం. పెరిదేవి,

(నెల్లూరుజిల్లా)

Rya Concession FOR 15 DAYS ONLY

రెల్వే పాకెట్ వాచి (జర్మనీలోతయారు) చెంచరిగా మారును షాక్ ప్రూఫ్ ప్రకన పైనది

మ 4/- వాచి రు. 11/- ,,

మ 30/- ,, రు 13/- ,,

రేడియం డయల్ రు 3/- అదికము

వాచీల ఆరడరుకు పోస్టేజి ఉచితం

RELIABLE WATCH CO POST BOX NO. 1423, CALCUTTA



LUCAS Batteries

లూకస్ బ్యాటరీలు

చాలకాలము మనును

లూకస్ ఇండియన్ సర్వీస్ లిమిటెడ్

కొలంబో • కలకత్తా • మదరాసు

Stronachs

Edited, Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St, Madras.

చౌక ధరలు. నాణ్యమైనవి

నెం. 40, 60, 80 డ్లు నాణ్యమైన నూలుతో చేతి మగ్గాలమీద తయారుచేయబడిన ధోవతులు, చౌక ధరలకు లభించును.

కావలసినవారు వివరములకు వ్రాయండి.

నారాయణపరం చేనేత సహకార ఉత్పత్తి విక్రయ సంఘము :

నారాయణపరము.

(చిత్తూరు జిల్లా)

కావలెను

అనేక రకముల గొప్ప తరగతి

వార్నిష్ చేసిన క్యాలెండర్లకు ఆర్డర్లు సంపాదించటానికి ఏజంట్లు: కావలెను. దరఖాస్తుదారులు అర్హత గలవారై యుండవలెను. కాంపిల్సుకు డిపాజిట్టు. అవసరము. National Calendar Mfg. Co. Howrah.

నోటీసు

ఇందుకు సంబంధించిన యావత్తు మందికి తెలియపరచునదేమనగా, 1-9-1951 తేదిన జరిగిన శుభోదయ పబ్లిక్ లిమిటెడ్ సభ్యుల అసాధారణ సమావేశమునందు చేయబడిన ప్రత్యేక తీర్మానము ద్వారా, మెసర్స్ వాలంటరీ వైండింగ్ అప్‌లో శుభోదయ పబ్లికేషన్స్ లిమిటెడ్ అను కంపెనీని వైండిప్ చేయుటకు తీర్మానింపబడినది. సి. బాలదేవన్, పి.ఎస్. రాఘవరామశాస్త్రి, అడ్వకేట్లు వాలంటరీ లిక్విడేటర్లుగా నియమింపబడినారు.

పైకంపెనీమీద కైయిను గలవారెవరైనను తమ క్లెయిమును 1951 సం॥ అక్టోబరు 15-వ తేదిలోగా క్రమమైన అఫిడవిటుమీద వివరములను తెలుపుతూ, విచారణకుగాను వాలంటరీ లిక్విడేటర్ల వద్ద దాఖలుచేయవలెను.

వాలంటరీ లిక్విడేటర్లు.

రెడీ స్టాకు నుండి

టైగరు 22 హా. ప.

జర్మనీ డీసెలు ఇంజనులు

పోవూరి సన్స్,

కాన్వెంటువీధి-విజయవాడ.

బ్రాంచి ఆఫీసు :

కొత్తపట్నం రోడ్డు - ఒంగోలు.

'వీరామృతం'

20 రోజులో నవాయి 40 రోజులో నవాయి పేహం. 80 రోజులో నవాయి తుష్టిలను నిర్మూల మొనర్చును రోజు రోజుకు గంట గంటకు గుణం గ్యారంటీ. 20 రోజులకు 3 మండలంపెట్టు రు 6-0-0 మాత్రం

లలితా మెడికల్ స్టోర్సు, రాజమండ్రి.

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

హెడ్డాఫీసు : మద్రాసు

లోకల్ ఆఫీసులు

ఎస్ప్లనేడ్, సౌకార్‌పేట, ఎగ్మూరు, ట్రిప్లికేన్, మౌంట్ రోడ్డు, రాయపేట, మైలాపూరు, త్యాగరాయనగర్, పరకువాకం, రాయపురం

మద్రాసు రాష్ట్రంలో వి అన్ని ముఖ్య ప్రదేశములందును, బొంబాయిలోను, బ్రాంచీలు, సబ్ ఆఫీసులు కలవు

మూలధనము

వసూలైనది	రు 72,00,000
చెల్లించినది:	రు 53,00,000
రిజర్వు ఫండ్:	రు 62,00,000

అన్ని విధములైన బ్యాంకింగ్ వ్యాపారం చేయబడును

ఎన్ గోపాల అయ్యర్,

సెక్రటరి.

రాష్ట్రంలో గ్రామాభ్యుదయ కార్యక్రమం

మంత్రి శ్రీ పరమేశ్వరన్ వివరణ

మదరాసు, సెప్టెంబరు 29: "అస్పృశ్యతా నివారణోపాయంగా పాధ్యమైనంతి వరకు సవర్ణుల ఇళ్ల ప్రక్కనే హరిజనులకు కూడా గృహనిర్మాణం జరిపించటం ప్రభుత్వోద్దేశ్యం" అని గ్రామోద్ధరణ మంత్రి పరమేశ్వరన్ నేడు పత్రికా ప్రతినిధులు సమావేశంలో వెల్లడించారు. ఈ ఆశయ సిద్ధికై ప్రభుత్వంవారు మదురజిల్లా తిరుమంగళం ఫీర్కాలో పవర్ణ హిందువుల ఇళ్లకు ప్రక్కగా ఒక సమానా హరిజన కలనను నిర్మించుటకు రు 8690 లు మంజూరుచేసి యున్నారని చెప్పారు

ప్రభుత్వంవారు నిర్వహిస్తూ వున్న గ్రామోద్ధరణ కార్యక్రమంతో గాంధీగారు సూచించిన మార్గాలలో రచనాత్మక కార్యక్రమంలో నిమగ్నులై యున్న సంస్థల సహకారము తీసుకొనే ఉద్దేశ్యంతో గ్రామాభ్యుదయ కార్యక్రమాన్ని జాలుకు సంస్థలకు అప్పగించుటకు ప్రభుత్వంవారు నిశ్చయించారని కూడా మంత్రిగారు తెలిపారు. ఈ కార్యనిర్వహణను, గాంధీగ్రామం (మధుర), గాంధీ ఆశ్రమం (ద. ఆర్కాటు) కోమరపాలెం ఆశ్రమం (కృష్ణా) గ్రామసేవామందిరం (అవంతిపురం)లకు అప్పగించి గ్రామాభ్యుదయ కార్యక్రమము అమలు జరుపుటకు రెవిన్యూ ఫీర్కా ప్రమాణమునకు మించని ఒక ప్రాంతమును ఎంచుకో వలసిందని కోరినామని మంత్రిగారన్నారు.

మంత్రిగారింకా ఈ విషయాలు తెలియ జేశారు:

గ్రామాభ్యుదయ స్కీము క్రింద పౌకర్యాలను నిర్ణీతమైన ఫీర్కాల లోని మేజరు పంచాయతీ క్రింద గ్రామాలకు కూడా వర్తింపజేస్తూ వుత్తర్వులు ఇచ్చియున్నాం. గోదావరి కడికట్ట క్రింద నున్న కొండ్రుకోట గ్రూపు ముప్పయి గ్రామాలు పోలవరం తాలూకాకు చెర్చబడినాయి. కూరగాయల పెంపకాన్ని ప్రోత్సహించే నిమిత్తం గ్రామస్తులకు బహుమతులిచ్చే స్కీమును ప్రభుత్వంవారు మంజూరుచేశారు. యీ కూరగాయల పెంపకం స్కీము ఆంధ్రప్రాంతంలో దెందులూరు ఫీర్కా, ప్రొద్దుటూరు ఫీర్కాలలో అమల్లోవుంది దెందులూరుఫీర్కా, తిరుమంగళం ఫీర్కాలలోని సర్వార్థ సహకార సంఘాలతినీళ్ళ నిమిత్తం ప్రభుత్వంవారు 7 గురు సీనియర్ సహకార సంస్థల ఇన్‌స్పెక్టర్ల నియామకమును మంజూరుచేశారు

నిర్ణీత కేంద్రాలలో బాలభట ఉద్యమారంభమునకు గ్రామసేవకులకు విద్యాలయ శిక్షణతోపాటు వారంరోజులు "కబ్‌మాస్టర్స్, ట్రయినింగ్ ఇచ్చుటకు ప్రభుత్వంవారు అనుమతి ఇచ్చారు.

క్వినైన్ కార్మికులకు వసతులు

క్వినైన్ తోటల్లో పనిచేసే కార్మికులకు ప్రభుత్వంవారు కల్పించిన వసతులుగూర్చి మంత్రిగారిట్లా అన్నారు. సింకోనా డెపార్టుమెంటు క్రింద పనిచేసే సుమారు 4 వేల కార్మికులకు ఉచితంగా నివాసములు, వైద్య విద్యా సౌకర్యాలు కలుగచేశారు. తిల్లితిండ్రులు పనికి వెడుతూ చిన్నపిల్లలను వదిలి వస్తుటకు వీలుగా శిశుసంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఖర్చుతో నే ఈ కేంద్రాలలోని పిల్లలకు తిండిపెడుతున్నారు పిల్లకు రోజుకు 0-2-0లు ఖర్చు చేయుటకు ప్రభుత్వంవారు మంజూరుచేశారు. ఇటువంటి కేంద్రాలు 9 వున్నాయి. వానిలో 850 పిల్లలుంటున్నారు బడికి వెళ్లేవారి నిమిత్తం 8 ఎలిమెంటరీ స్కూళ్లు వున్నాయి. వీనిలో 600 మంది చదువుకుంటున్నారు. కార్మికులు సిబ్బంది పౌకర్యంకొరకు సహకార స్టోర్సు, వాణిక్రింద ఫలహారశాలలు వున్నాయి. అన్నీ పేరి మొగవారికి రు 1-4-0, ఆడవారికి రు 1-0-0 మజూరీ గిట్టుతూ వుందన్నారు.

డెవలప్‌మెంటు కార్యదర్శి శ్రీ కె యం లోబో ప్రభు వి. సి యస్. గారు సాధ్యమైనంతిత్వరలో ఇండియాగవర్నమెంటువారు దేశంలోని సింకోనా తోటలకు సంబంధించిన వ్యవహారాలను పరిష్కరించుటకు సమావేశం జరుపనున్నదని వెల్లడించారు. ఆ సమావేశం జరిగేలోగా 20 వేలపౌనుల క్వినైన్ సల్ఫేటు 20 వేల పౌనుల సింకోనా ఫెబ్రిఫ్యూజ్, 5 వేల పౌనుల టోటా క్వినైను ఎగుమతి చేయుటానికి ఇండియా ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని తెలియజేశారు

పటేర పరిశ్రమల అభివృద్ధికి గాను ఒక పరిశోధన కేంద్రమును స్థాపించుటగూర్చి, పటేర పరిశ్రమలగూర్చిన విషయ సేకరణ గావించుటకు ప్రభుత్వంవారు యోచిస్తూ వున్నారని గ్రామోద్ధరణ మంత్రి తెలియజేశారు

ఈ సంవత్సరం లోగడవున్న 435 హరిజన్ హాస్టల్సు కు తోడుగా 87 హాస్టల్సు ఏర్పడినాయని కూడా మంత్రిగారన్నారు సుగాలీలు, యానాదులు మొదలగువారికి ఇస్తూవున్న సౌకర్యాలను మరో మూడు సంవత్సరాలవరకు పొడిగించబడ్డాయన్నారు.

ఆగస్టులో జిల్లా కేంద్రాలలో జీవనవ్యయం

మదరాసు, సెప్టెంబరు 29 1951 ఆగస్టు నెలలో ఈ క్రింది కేంద్రాలలో తక్కువ వేతనం వచ్చే ఉద్యోగుల జీవనవ్యయం ఈ విధంగా వుంది: విశాఖపట్నం 877 8; ఏలూరు 455.8; బళ్ళారి 400.2 పాయింట్లు.

కాంగ్రెసు అంతఃశుద్ధికై పండితనెహ్రూ కృషి

ఫలిస్తుందని వినోబాభావే ప్రకటన

బర్మాను (హోషింగాబాద్) సెప్టెంబరు 28: ఆచార్య వినోబాభావేగారు నేడుదయము యివటికి విచ్చేసిరి. ఇచటి గ్రామస్థులు వీరి సన్మానమునకై యిచట ఏర్పాటుచేసిన సభలో ఉపన్యసిస్తూ యిలా అన్నారు

కాంగ్రెసువందు అంతశ్శుద్ధి కలుగ చెయ్యాలని పండిత జవహర్‌లాలు నెహ్రూగారు చేస్తున్న కృషి మెచ్చదగినది. రాబోయే ఎన్నికలలో కాంగ్రెసు గెల్చాందుటకే యీ ప్రయత్నం చేస్తున్నట్లయితే, యీ కృషి తిప్పక ఫలిస్తుంది. అంతశ్శుద్ధి అనేది ఆత్మత్యాగం వల్లను సేవవల్లను సిద్ధిస్తుంది: నిజాయితీగల వారికి సమర్థుడైనవానికి మీ వోటు యివ్వవలెనేగాని పార్టీ అభిమానాలతో మీరు మీ వోటు యివ్వకండి.

భూమిలేని వారికి భూములను దానం చేసే నిమిత్తమై భూస్వాములకు విజ్ఞప్తి చేస్తున్నాను. నేను సన్యాసిత్యాగి అని వర్ణిస్తున్నాను కాని భూస్వాములు చాలామంది చేస్తున్న త్యాగం చూస్తే నాకే ఆశ్చర్యమువుతుంది. అందుచేతనే నేను కాలినడకను బయలుదేరి భూదానయాత్ర చేస్తున్నాను. దరిద్రనారాయణుడు యీ దానమును అడుగుటకు అధికారము కలిగియున్నాడు.

నేడు ఆచార్య వినోబాభావేగారికి 528 ఎకరాల వరకు దానం చేయబడెను.

అంతర్జాతీయ ఫిలిం మహోత్సవం

బొంబాయిలో పెద్ద యెత్తున ఏర్పాట్లు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28: రాష్ట్ర 7-వ తేదీ మొదలు 21-వ తేదీ వరకూ బొంబాయిలో అంతర్జాతీయ ఫిలిం మహోత్సవం జరుపడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని సమాచార శాఖామంత్రి దివాకర్ గారు ఇవాళ పార్లమెంటులో ఒక ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు. బొంబాయిలో అయిపోయిన తరువాత ఈ మహోత్సవం కలకత్తా, ఢిల్లీ, మద్రాసుల్లోకూడా వారంరోజులపాటు జరుగుతుందట. ఈ మహోత్సవంలో పాల్గొనడానికి రష్యా, జపాను, చైనా, యుగోస్లావియా, ఫ్రాన్సు, అమెరికా, ఇంగ్లాండు, ఆస్ట్రేలియా మొదలైన 43 దేశాలకు ఆహ్వానాలు వెళ్ళాయి ఈ వివిధ దేశాలవారి పోకడ లెట్లున్నాయో ప్రజానీకానికి, పరిశ్రమదారులకూ ప్రత్యక్షంగా తెలిసే అవకాశాలు కల్పించడానికే యిది ముఖ్యంగా యేర్పాటు చేయబడినట్లు దివాకరుగారు చెప్పారు.

క్రీడారంగం

నేషనల్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ ఫైనల్

బొంబాయి, సెప్టెంబరు 80' నేషనల్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ ఫైనలువందు నేడు బెంగాలుజట్టు, బొంబాయిజట్టును ఒక గోలుచేసి ఓడించింది గత మూడు సంవత్సరాలలోను వరుసగా యీ టూర్నమెంటులో బెంగాల్ జట్టు గెలుపొందియున్నది బొంబాయి జట్టు, బెంగాలు జట్టునకు ఏవిధంగానూ తాలదు కాని నేటి ఆటలో బొంబాయి గోలీ సుధప్రసాద్ విశేషమైన ప్రతిభ కనపరచి అనేకసార్లు గోలు కొకుండా ఆపాడు. కాని ఆట ముగియుటకు ఇంకా ఏడు నిమిషాలుండగా బెంగాలు గోలు చేసి గెలుపొందింది ఆట అనంతరం ఎస్. కె. పాటిల్ బహుమతులు పంచిపెట్టారు.

హైద్రాబాద్ టేబుల్ టెన్నిస్

హైద్రాబాదు, సెప్టెంబరు 30 హైద్రాబాద్ స్టేటు టేబుల్ టెన్నిస్ టూర్నమెంటులో నిన్న సాయంకాలం టి తిరువెంకటంపకు త్రివిధజయము లభించింది. పురుషులు సింగిల్సు నందు అతడు ఎం. వి. ఎస్. విజల్‌ను ఓడించెను. డబుల్సునందు సికందర్ ఆలీతో కలసి ఎం. వి. ఎస్ విజల్, ఎం. హెచ్. మేఖ్రిలను ఓడించాడు. మిక్స్‌డ్ డబుల్సునందు మిస్ పయింగ్ సుల్తానాతో కలసి ఎం. వి. ఎస్. విజల్ మిస్ పలినిలను ఓడించాడు. స్త్రీలు సింగిల్సునందు మిస్ పయింగ్ సుల్తానా, మిస్ లీలను సులభముగా ఓడించెను జూనియర్ సింగిల్సునందు సికందర్ షా, రామకృష్ణను ఓడించెను. ఆటల అనంతరం, వి కె ధాగేగారు బహుమతులు పంచి పెట్టారు.

థామస్ కప్‌పోటీ

మెల్‌బోర్న్, సెప్టెంబరు 80 థామస్ కప్ బాడ్మింటన్ టూర్నమెంటు పసిఫిక్ ప్రాంతి ఫైనలువందు నిన్న మొదటి రోజున ఇండియా జాలుకు ఆటలలో ఆస్ట్రేలియాను ఓడించింది. మిగిలిన ఆటలు రేపు జరుగుతాయి. నిన్న టి ఆటల ఫలితాలిట్లున్నాయి. కేవేందర్ మోహన్, హెన్రీపెరీరాలు ఎ. ఎస్ మెకాలీ, ఎ. జి. మెకాలీలను ఓడించారు. టి ఎస్. సేన్, ఆర్ రస్తోగీలు కేవేందర్ మోహన్, ఎ. ఎస్. మెకాలీలను; టి. ఎస్. సేన్, ఎం. గుహాలు కప్పెల్, పి. కటలను ఓడించారు.

యూనియన్ ప్రజా ప్రతినిధుల సభ

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుకు అందిన అభ్యర్థిత్వ దరఖాస్తులు

విజయవాడ, సెప్టెంబరు 28.- యూనియన్ ప్రజా ప్రతినిధుల సభ అభ్యర్థిత్వాలకై దిగువ పేర్కొన్నవారు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుకు దరఖాస్తులు పెట్టుకొన్నారు.

పాతపట్నం: బై. వి రమణమూర్తి పాట్నూరి స్వామిబాబు, డబ్లియు. వి. వి. బి రామలింగం, టి. రంగనాథరావు, ఎ. ఆర్. ఖాన్‌గార్లు.

శ్రీకాకుళం: పి. యల్. యన్. రాజు, జి. వి. రామమూర్తి, ఆర్. లక్ష్మీధరసింహంగార్లు.

పార్వతీపురం: గోవిందరావు సామ్యాను, యస్. సీతారాము పాత్రుడుగార్లు.

విజయనగరం: యస్. వి. చలమాజి, పి. వీరభద్ర స్వామిగార్లు.

విశాఖపట్నం: వి. కె. గుప్త, జి దుర్గాబాయి, వి. వి. గిరి, కె. సుబ్బరాజు (షెడ్యూల్డు) వీరన్న పడాల్‌గార్లు.

కాకినాడ: యం. తిరుమలరావుగారు.

రాజమండ్రి: కళా వెంకటరావు, (షెడ్యూల్డు) పండు లక్ష్మణస్వామి పి. సుబ్బారావుగార్లు.

ఏలూరు: పి. కోదండరామయ్య, యస్ బ్రహ్మయ్య, కె. జి గోపాలరావు, యం. సత్యనారాయణరావు, వి. సత్యనారాయణరావు, పి. బాపిరాజు, వి. గంగరాజాగార్లు (షెడ్యూల్డు): కె. పరోజినీదేవి, టి వి రాఘవులు, యస్. ప్రకాశరావుగార్లు.

బందరు: కె పి మల్లిఖార్జునుడు, వి. సుబ్బరావు, వి. దామోదరరావుగార్లు.

గుడివాడ: పెనూరి సత్యనారాయణ, బలరామకృష్ణయ్య, డి. రాఘవేంద్రయ్య, కె. యల్. నరసింహరావుగార్లు.

విజయవాడ: అప్పికట్ల జోసెఫ్, కె దక్షిణామూర్తి, టి వాగేశ్వరరావు, రాజ్యంసింహా, ఈద్పుగంటి బాలవీర రాఘవయ్య. పి. వెంకటసుబ్బారావు, పి. రామకోటయ్యగార్లు.

తెనాలి :- కె. రఘురామయ్య, యం. వెంకటరాజుగార్లు.

గుంటూరు :- షేక్ గాలీబ్, జి వి పున్నయ్యశాస్త్రి

నరసరావుపేట :- కె వేణుగోపాలరెడ్డి, యస్ అంజనేయులురెడ్డి, ఎ పరశాదేవి, టి. అమ్మన్న, గుంటూరు నరసింహారావుగార్లు.

ఒంగోలు :- వి. శేషారెడ్డిగారు (షెడ్యూల్డ్) వి. సి కేశవరావుగారు

నెల్లూరు :- వి. రాఘవయ్య, వి. కోదండరామిరెడ్డి గార్లు

పందార్వాల :- పంచేర్ శేగ్, పి కోటయ్యనాయుడు, జి. వెంకటరెడ్డి, యస్ వెంకటసుబ్బయ్య, యం. కె. వి. రెడ్డిగార్లు.

కర్నూలు :- యస్. మద్దిరెడ్డి, టి. భాస్కరరావుగార్లు.

బళ్ళారి :- టి. జి తిమ్మయ్య పెట్టి హెచ్. సీతారామరెడ్డి.

అనంతపురం :- కె. వి. నరసింతుల్లా, పి. లక్ష్మయ్య, ఎ. రాయప్పగార్లు

పెనుగొండ :- కల్లూరి సుబ్బారావుగారు.

కడప :- సి యల్. నరసింహారెడ్డి, వి. కొండారెడ్డిగార్లు.

చిత్తూరు (షెడ్యూల్డు) యం. వి. గంగాధర శివగారు

తిరుపతి :- ఆనంతశేయనం అయ్యంగార్, టి. కె. టి యస్. ఆర్. తాతాచారిగార్లు.

కౌన్సిల్ ఆఫ్ స్టేట్సు

కె. భావనారాయణ, కె. నరదాచారి, పి సూర్యనారాయణ, శంభుప్రసాద్, కృపానిధిగార్లు స్వ. వి.

లెజిస్లేటివ్ కౌన్సిల్

కాకినాడజిల్లా యస్. సాయిబాబారావు, డి సీతారాయ్య, పి రామకృష్ణరావు, బి నాగేశ్వరశాస్త్రిగార్లు.

విశాఖ:- వి. రామసింగ్, యం ఎ. రెడ్డి, కె పాపయ్య, పి వీరభద్రస్వామి, పి వీరభద్రరావు, కె. యస్ నాయక్, టి రామశర్మగార్లు.

తూర్పు గోదావరి.- వి. అప్పల నరసింహారావు, కె పాలయ్య, యస్ మహమ్మద్ ఇస్మాయిల్‌గార్లు

పశ్చిమ గోదావరి - యం సీతారామదాసు, యస్. పి. శంకరం, కె. శేషశాయి, జి. జోగయ్యశర్మగార్లు.

కృష్ణా:- పి. నాగేశ్వరరావు, కె. ఇబ్రాయిల్, యం. నరసింగరావు, వి. కృష్ణయ్య, పి. గంగాపతిరావు, కె. భావనారాయణ, కె. రామబ్రహ్మం, పి. నాగేశ్వరరావు, జి. వి సుబ్రహ్మణ్యం, టి వి. గోపాలరావు, ఎ. ప్రసాదరావు, పి. హెచ్ సుబ్రహ్మణ్యంగార్లు.

గుంటూరు:-ఆర్. వెంకటప్ప, యం సుందరరావు, కె. యల్. నారాయణ, యస్ దశరథరామయ్య, ఎ లక్ష్మీనారాయణరావు, కె, నరసింగరావు, వి గోపాలకృష్ణయ్య, యస్. రాజయ్య, వి. సత్యనారాయణరావుగార్లు.

నెల్లూరు.-వి. సుబ్బరామిరెడ్డి, యస్. వెంగయ్యశెట్టిగార్లు

కర్నూలు.-ఎ. యల్. నరసింహమూర్తి, డి వి. సుబ్బశాస్త్రి, ఆర్. కె. రామలింగారెడ్డి, యస్ మద్దిరెడ్డి, పి. యం. మహబూబ్ బేగ్, వి. పి శివారెడ్డి, పి. వి. సుబ్బయ్య.

బళ్ళారి.-యస్. మృత్యుంజయశాస్త్రి, యస్. లక్ష్మీదేవిగార్లు.

కడప -జి నారాయణ రెడ్డిగారు.

చిత్తూరు:-ఆర్. వి. రామకృష్ణరాజు ఆర్. బాధమునిరెడ్డిగార్లు

మద్రాసు:-డి. కృష్ణమూర్తి, కె వి. స్వామి, కె. సోమేశ్వరమ్మ, వి పెంకటరత్నంగార్లు. స్వ. వి.

చైనా జాతీయ దినోత్సవాలు

పెకింగులో మావ్‌సేటుంగ్ విందు

లండన్, సెప్టెంబరు 30: చైనా జాతీయదినోత్సవాల సందర్భంలో కేంద్రప్రజాప్రభుత్వాధ్యక్షుడు మావ్‌సేటుంగ్ నేటి సాయంకాలం విందు చేశారని బర్లిన్ వార్తా సంస్థ పెకింగు నుండి తెలియపరిచింది.

చైనా జాతీయ దినోత్సవ సందర్భంలో బ్రిటిష్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి హారీ పాలిట్ పంపిన సందేశాన్ని పెకింగు రేడియో ప్రకటించింది. ఆ సందేశంలో ఇలా ఉన్నది:-

"అమెరికా దురాక్రమణను బ్రిటన్ బలపరచడం బ్రిటన్ చరిత్రలో ఒక తీరని మచ్చ యుద్ధాన్ని విస్తృతంచేసి బ్రిటన్‌ను కూడా భస్మీభూతం చేయాలనే అమెరికా కోరుతున్నది. కొరియా యుద్ధ విరమణ సంభాషణలను అమెరికనులు భగ్నపరచడానికి ఇదే కారణం అమెరికా యుద్ధ నౌకాదళాలను టోరీలు బ్రిటిష్ కార్మిక పక్షంలోని మితవాదులు బలపరుస్తున్నారు. వాణిజ్య రంగంలో చవుక పరకలతో జపాన్ తిరిగి పోటీ చేయడానికి వీరు కారకులు అవుతున్నారు. దానివల్ల బ్రిటన్ ఆర్థిక వ్యవస్థ ధ్వంసమౌతుంది."

రేడియో

అక్టోబరు 3 బుధవారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) వరకు 7-30 మద్రాసు వరకు 8 ఆంగ్లమున వా॥

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1 మద్రాసు (బి) వరకు 1-30 మద్రాసు (ఎ) వరకు 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 2 మద్రాసు (బి) వరకు 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు

సా॥ 5-30 విన్నకోట దక్కిణ పీజ 5-50 తుర్లపాటి రామకోటేశ్వరరావు 6-10 స్థానిక వ్రకటనలు వాతావరణము 6-20 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 6-30 గ్రామస్థుల కార్యక్రమం ప్రజారోగ్యము ప్రధాన కర్తవ్యము గూడెము పరిశుభ్రత ప్రవంగం పాడరా తెనుగమ్మయకము ప్రబోధగీతం విశేషాలు ప్రకటనలు దరకల వాతావరణము 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం ద్రావిడి యుధిష్ఠిర సంవాదము పురాణ కాలక్షేపం విశ్వనాథ వెంకటేశ్వర్లు 7-30 (ఎ) వరకు 7 45 స్థానిక పరిపాలన రాజకీయ ప్రవంగం పి నరసింహం 8 ఆజ్ఞ నాటక 8-30 (ఎ) వరకు 9-30 ఎం గోవిందస్వామినాయుడు వేణువు 10 శాస్త్రీయ సంగీతం (బి) అరియకుడి రామానుజయ్యంగార్ సాక్షాత్ ఎ జి సుబ్రహ్మణ్యంమదురమణి అయ్యర్ వి. వి శేషకోటన్ ఎస్ వి సుబ్బయ్యభాగవతార్ 10-30 ముగింపు

హైద్రాబాద్

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 తెలుగు హిందీలో నేటి కార్యక్రమ సమీక్ష 7-20 శాస్త్రీయ సంగీతం 7-50 పాటిసంగీత (బి) 8 ఆంగ్లమున వా॥ 8-15 గీత్ మజర్ ఎం హెచ్ ఖాన్ 8 30 భజన్ మనోహరరావు ముకేష్ కర్ 8 40 గీత్ అబ్దిరజా 8-50 మజరిన్ ఎం. హెచ్ ఖాన్

మ॥ 1-30 శాస్త్రీయం (బి) 1 పాటంగి (బి) 1.10 యుగళగీతాలు (బి) 1-30 ఆంగ్లమున వా॥ 1 40 బృందగానావళి (బి) 1-50 తెలుగున వా॥

సా॥ 5-30 హిందీలో పిల్లల కార్యక్రమం 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు 6-20 భజన్ మనోహరరావు ముకేష్ కర్ 6.30 గాత్రసంగీతం 6-45 గ్రామసీమ భజన గాన 7 తెలుగున వా॥ 7-15 గ్రామసీమ అభివృద్ధి గ్రామము గ్రామ నిర్మాణము ప్రవంగం పెంపు రోజాల దూపకము విశేషాలు మార్కెట్ పరకల వాతావరణము 8-15 ఆంగ్లమున ప్రవంగం 8.30 టి. సూర్యనారాయణ (బి) 8-45 సంస్కృత కార్యక్రమం 9 ఆంగ్లమున వా॥ 9-15 హిందీలో వా॥ 9-30 ఉర్దూలో జాతీయ 10 గాత్రసంగీతం 10-15 ముగింపు

కార్పొరేషన్ బ్యాండు

మద్రాసు, అక్టోబరు 1. రేపు సాయంకాలం బదున్నర గంటలకు త్యాగరాయనగర్ పాతగార్ పార్కులో కార్పొరేషన్ బ్యాండువాద్య సమ్మేళనం ఉంటుంది

తిరుపతి :- ఆనంతశేయనం అయ్యంగార్, టి. కె. టి యస్. ఆర్. తాతాచారిగార్లు.

కౌన్సిల్ ఆఫ్ స్టేట్సు

కె. భావనారాయణ, కె. నరదాచారి, పి సూర్యనారాయణ, శంభుప్రసాద్, కృపానిధిగార్లు స్వ. వి.

లెజిస్లేటివ్ కౌన్సిల్

కాకినాడజిల్లా యస్. సాయిబాబారావు, డి సీతారాయ్య, పి రామకృష్ణరావు, బి నాగేశ్వరశాస్త్రిగార్లు.

విశాఖ:- వి. రామసింగ్, యం ఎ. రెడ్డి, కె పాపయ్య, పి వీరభద్రస్వామి, పి వీరభద్రరావు, కె. యస్ నాయక్, టి రామశర్మగార్లు.

తూర్పు గోదావరి.- వి. అప్పల నరసింహారావు, కె పాలయ్య, యస్ మహమ్మద్ ఇస్మాయిల్‌గార్లు

పశ్చిమ గోదావరి - యం సీతారామదాసు, యస్. పి. శంకరం, కె. శేషశాయి, జి. జోగయ్యశర్మగార్లు.

కృష్ణా:- పి. నాగేశ్వరరావు, కె. ఇబ్రాయిల్, యం. నరసింగరావు, వి. కృష్ణయ్య, పి. గంగాపతిరావు, కె. భావనారాయణ, కె. రామబ్రహ్మం, పి. నాగేశ్వరరావు, జి. వి సుబ్రహ్మణ్యం, టి వి. గోపాలరావు, ఎ. ప్రసాదరావు, పి. హెచ్ సుబ్రహ్మణ్యంగార్లు.

గుంటూరు:-ఆర్. వెంకటప్ప, యం సుందరరావు, కె. యల్. నారాయణ, యస్ దశరథరామయ్య, ఎ లక్ష్మీనారాయణరావు, కె, నరసింగరావు, వి గోపాలకృష్ణయ్య, యస్. రాజయ్య, వి. సత్యనారాయణరావుగార్లు.

నెల్లూరు.-వి. సుబ్బరామిరెడ్డి, యస్. వెంగయ్యశెట్టిగార్లు

కర్నూలు.-ఎ. యల్. నరసింహమూర్తి, డి వి. సుబ్బశాస్త్రి, ఆర్. కె. రామలింగారెడ్డి, యస్ మద్దిరెడ్డి, పి. యం. మహబూబ్ బేగ్, వి. పి శివారెడ్డి, పి. వి. సుబ్బయ్య.

బళ్ళారి.-యస్. మృత్యుంజయశాస్త్రి, యస్. లక్ష్మీదేవిగార్లు.

కడప -జి నారాయణ రెడ్డిగారు.

చిత్తూరు:-ఆర్. వి. రామకృష్ణరాజు ఆర్. బాధమ